నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
గురువారం 20 మార్చి 2025 పేజీలు 8



## సిట్ దర్యాప్తు వేగవంతం చేయాలి

సిట్ బృందానికి జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాలు

8 లో...

# యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలి

- శ్రీ హర్షిణీ డిగ్రీ కళాశాల జాబ్‌మేళాకు విశేష స్పందన
- 506 మంది ఉద్యోగాలకు ఎంపిక: కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా
- నిరుద్యోగ యువత ఉపాధికి పెద్దపీట: దామచర్ల నాగసత్యలత









ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శ్రీ హర్షిణి డిగ్రీ కాలేజ్, ఒంగోలులో ఉద్యోగ మేళా బుధవారం నిర్వహించారు. జాబ్‌మేళాలో 51 కంపెనీలు పాల్గొన్నాయి. ఈ జాబ్ మేళాకు 1615 మంది అభ్యర్థులు హాజరువగా అందులో 506 మంది ఎంపికయ్యారు. మరో 134 మంది 2వ ఇంటర్వ్యూకు ఎంపికైయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ తమీమ్ అన్సారియా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం కృషి చేయాలని, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సెలెక్ట్ ఐన అభ్యర్థులు చిన్న, పెద్ద కంపెనీ అని చూసుకోకుండా కొంతకాలం అనుభవం వచ్చేంత వరకు పని చేస్తుంటే అభివృద్ధి చెందుతారని తెలియజేశారు. మరో అతిథి దామచర్ల నాగ సత్యలత మాట్లాడుతూ యువతకు ప్రైవేట్ రంగ ఉపాధి అవకాశాలను కల్పించడంలో ప్రభుత్వ భరోసా మేలు కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ జి. రవికుమార్ మాట్లాడుతూ జాబ్‌మేళా మా ప్రాంగణంలో నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నైపుణ్యలను మెరుగు పరచుకోవడం ద్వారా ఉద్యోగ అవకాశలు పొందవచ్చునని సూచించారు. జిల్లా నైపుణ్యభివృద్ధిసంస్థ అధికారి రవితేజ మాట్లాడుతూ ప్రభుత్వం నైపుణ్యభివృద్ధి కేంద్రం ద్వారా అందుబాటులో ఉన్న శిక్షణ కార్యక్రమాలను వినియోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధికల్పనధికారి టి.భరద్వాజ్, స్టెప్ సి.ఇ.ఓ శ్రీమన్నారాయణ, శ్రీహర్షిణి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డి. ఆంజనేయులు, అధ్యాపకులు, ఉద్యోగ మేళా నిర్వహణలో భాగమైన అధికారులు, ఎపీఎస్సీఎస్‌డీసీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు ఎలాంటి నష్టం రానివ్వం

**కంది పంటను మద్దతు ధరతో కొనుగోలు చేస్తాం**

**చిమట గ్రామంలో కందుల సేకరణ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**





మద్దిపూడి, మేజర్‌న్యూస్: రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర రావాలనేది ప్రభుత్వం లక్ష్యమని, అందులో భాగంగా జిల్లాలో కంది పంటను మద్దతు ధరతో రాష్ట్ర ప్రభుత్వం ఏపి మార్క్ ఫెడ్ ద్వారా రైతుల నుండి కొనుగోలు చేయడం జరుగుతోందని జిల్లా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియ, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణతో కలసి మద్దిపూడి మండలం, చిమట గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం గోదాములో ఏర్పాటు చేసిన కందులు సేకరణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల వద్ద నుండి కందులు కొనుగోలు విధానాన్ని పరిశీలించి మార్క్ఫెడ్ అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 126 మెట్రిక్ టన్నుల కందులను మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడం జరిగిందని, చిమట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం గోదాములో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం ద్వారా ఈ నెల 18న 25 టన్నులు, ఈ రోజు ఇప్పటి వరకు 35 టన్నుల కందులును రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం జరిగిందని మార్క్ఫెడ్ జిఎం శ్రీహరికృష్ణ, జిల్లా కలెక్టర్‌కు వివరించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు కలుగకుండా కందులును కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, మార్క్ఫెడ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా చిమట గ్రామస్తులు, గ్రామంలో నెలకొని వున్న తాగు నీటి సమస్యను, స్మశాన వాటిక సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా, జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణతో కలసి చిమట గ్రామాన్ని సందర్శించి, ఆయా ప్రదేశాలను పరిశీలించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట కనిగిరి ఆర్ డిఓ కేశవర్ధన్ రెడ్డి, వ్యవసాయ శాఖ జేడి శ్రీనివాసరావు, మార్క్ఫెడ్ జిఎం హరి కృష్ణ, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.







బుధవారం సాయంత్రం విజయవాడలోని మున్సిపల్ స్టేడియంలో రెండో రోజు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకు నిర్వహిస్తున్న ఆటల పోటీల్లో సహచర సభ్యులతో కలిసి బ్యాడ్మింటన్ అటలో పాల్గొని ఉత్సాహంగా ఆడిన ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్

## పెరిగిన అమ్మవారి ఆలయ ఆదాయం



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్: చందోలు గ్రామంలో గల శ్రీ బగలాముఖి అమ్మవారి దేవస్థానం లో ఈనెల 19వ తారీఖు బుధవారం ఉదయం 11 గంటలకు శ్రీ అమ్మవారి దేవస్థానం ఆవరణ లో ఈ క్రింద తెలుపబడిన లీజు లైసెన్స్ హక్కుల కొరకు బహిరంగ వేలం పాటలో 24 మంది హాజరు కాగా అందులో 12 మంది ప్రధమ ధరావత్తులు చెల్లించి పాటలో హెచ్చు పాటదారులుగా పాల్గొన్నారు. ఆలయంలో లైటింగ్ డెకరేషన్ కొరకు కొండవీటి జగదీష్ రూ 1,12,000, వంట పాత్రలు సామాన్లు సప్లై చేయుట కొరకు కానగంటి లోకేష్ రూ 73,000, అమ్మవారికి భక్తుల సమర్పించు చీరలు సేకరించుకొను హక్కులకు బాపట్ల శ్రీనివాసరావు రూ 94,000 లకు బహిరంగ వేలం పాటలలో లీజు లైసెన్సు పొందుటకు హెచ్చుపాట దారులుగా పాడుకున్నారు. ఈ బహిరంగ వేలం పాట నిర్వహణ బాపట్ల దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఎమ్ గోపి, ఆలయ పూజారులు భక్తుల సమక్షంలో పాటలు నిర్వహించామని కార్య నిర్వహణ అధికారి జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

## డిబిఆర్సి రాష్ట్రస్థాయి సమావేశంలో దేవరకొండ రాము



బాపట్ల మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ లోని ఎస్సీ/ఎస్టీ వర్గాల సామాజిక-ఆర్థిక, సాంస్కృతిక సవాళ్లు: సమ్మిళిత అభివృద్ధి కోసం దృక్పథాలు, మార్గాలు అనే అంశంపై గుంటూరు లోని గోరంట్లలో దళిత్ బహుజన్ రిసోర్స్ సెంటర్ లో రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. డిబిఆర్సి సీఈవో అల్లాడి దేవ కుమార్ అధ్యక్షతన డొక్కా మాణిక్య వరప్రసాద్, వీక్షణా సమావేశంలో పాల్గొన్న పివి రమేష్, విజయ్ కుమార్, పి.దేవ్ పాల్ తదితరులు పాల్గొని ప్రస ంగించారు.ఈ కార్యక్రమానికి బాపట్ల జిల్లా నుండి జాతీ య గిరిజన ఫెడరేషన్ నాయకుడు దేవరకొండ రాము హాజరయ్యారు. ఆరు జిల్లాల నుండి మొత్తం 150 మంది పాల్గొన్నారు.

## శాంతినగర్ స్మశాన వాటిక శుభ్రతకు ఆదేశాలు



బాపట్ల టౌన్, మేజర్న్యూస్: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని శాంతి నగర్ నందు గల ముస్లింల స్మశాన వాటికను బుధవారం మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి పరిశీలించారు. రంజాన్ పండుగ సమీపిస్తున్నందున స్మశాన పరిసరాలను శుభ్రం చేయించాలని మత పెద్దలు కమీషనర్ ని కోరారు.సత్వరమే స్మశాన పరిసరాలను బాగుచేయాలనీ సంబంధిత అధికారులను కమీషనర్ ఆదేశించారు. వారి వెంట మునిసిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి,శానిటరీ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాసరావు ఉన్నారు.

## జవాబు పత్రాల మూల్యాంకనానికి హాజరు కావాలి: పి.ఎర్రయ్య



బాపట్ల, మేజర్న్యూస్: నేటి నుండి బాపట్ల జిల్లా లో ఉన్న ఫిజిక్స్, ఎకనామిక్స్ జవాబు పత్రాల మూల్యాంకనకు ఇంటర్మీడియట్ బోర్డు నుండి ఆర్డర్స్ పొందిన అన్ని రకాల మానేజ్మెంట్ లకు చెందిన కాలేజీలకు సంభందించిన అధ్యాపకులు తప్పనిసరిగా 20/03/2025 ఉదయం 9:30 కి ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీ, చీరాల నందు రిపోర్ట్ చేయ వలసినదిగా బాపట్ల జిల్లా ఇంటర్మీడియట్ వృత్తి విద్యా శాఖ అధికారి పి. ఎర్రయ్య తెలియ చేశారు, రిపోర్ట్ చేయ ని వారిని శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# పూర్వ విద్యార్థుల భవన మొదటి అంతస్తు ప్రారంభోత్సవం





బాపట్ల, మేజర్న్యూస్: బాపట్ల వ్యవసాయ కళాశాలలో బుధవారం పూర్వ విద్యార్థుల భవనం (ఆలమ్ని హౌస్) మొదటి అంతస్తు ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. కళాశాల అసోసియేట్ డీన్ డా. పి. ప్రసూన రాణి పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డా. ఆర్. శారదా జయలక్ష్మిదేవి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సహకారంతో 1945లో ఏర్పాటు చేయబడిన కళాశాల అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని, అదే విధంగా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కళాశాల విద్యా ర్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయి అని వ్యక్తపరి చారు. హాజరైన పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ కళాశాల మీద ఉన్న మమకారంతో పూర్వ విద్యార్థులందరం సమన్వ యంతో మా వంతు సహాయంగా ఆలమ్ని హౌస్ నిర్మాణాని కి విరాళాలు అందజేశామని తెలిపారు. అదే విధంగా ప్రతి ఏడాది ఆయా బ్యాచ్ ల తరపున కళాశాలలో అత్యధిక ఉత్తీ ర్ణత సాధించిన విద్యార్థులకు బంగారు పతకాన్ని అందిస్తున్నా మన్నారు. విశిష్ట అతిథులుగా ఆచార్య ఎన్. జి. రంగా వ్యవ సాయ విశ్వవిద్యాలయ అధికారులు డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా.పి.వి.సత్యనారా యణ,డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డా. జి. కరుణ సాగర్ , డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డా. సి.హెచ్. శ్రీనివాస రావు, డీన్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ డా. మణి, రిజిస్ట్రా ర్ డా. జి.రామచంద్రరావు, ఆడిటర్ డాక్టర్ బి. వి.ఎస్ ప్రసాద్ హాజరయ్యారు. కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, విశ్రాంత ఆచార్యులు, ఇతర గౌరవ అతిధులు పాల్గొన్నారు.

# రెండు గ్రామాలలో సిసి రోడ్లకు శంకుస్థాపనలు



భట్టిప్రోలు,మేజర్న్యూస్: భట్టిప్రోలు మండల పరిధిలోని పెదపులివర్రు,ఓలేరు గ్రామపంచాయతీలలో రెండు గ్రామ పంచాయతీలకు చెరో రూ 5 లక్షలను, మొత్తంగా రూ 10 లక్షలు సిసి రోడ్ల నిర్మాణం నిమిత్తం మండల పరిషత్ నిధుల నుండి మంజూరు చేయడం జరిగింది. మండల పరిషత్ అధ్యక్షురాలు డి.వి.లలిత కుమారి బుధవారం ఆయా నిర్మాణాలకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.ఎంపీపీ మాట్లాడుతూ అవసరాలను గుర్తించి ప్రతి గ్రామంలో రోడ్లు,త్రాగునీటి సరఫరా,పక్కా డ్రైన్ల నిర్మాణం నిమిత్తం మండల పరిషత్ నుండి నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.అందులో భాగంగా పెదపులివర్రు,ఓలేరు గ్రామపంచాయతీలకు స్థానిక ఎంపీటీసీ సభ్యుల అభ్యర్థన మేరకు చెరో రూ 5 లక్షలు మంజూరు చేయడం జరిగిందని,రోడ్డు నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ లను కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు నీలా సాంబమ్మ,వార్డు సభ్యులు,స్థానిక నాయకులు డి నాగమల్లేశ్వరరావు,టి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# భట్టిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపిపి



భట్టిప్రోలు,మేజర్న్యూస్: భట్టిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల పరిషత్ ప్రజా పరిషత్ అధ్యక్షురాలు మరియు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ దావూరి వెంకట లలిత కుమారి బుధవారం తనిఖీ చేశారు.ఇందులో భాగంగా ఆసుపత్రి రికార్డులను,గతంలో చేసిన పనుల వివరములను, బిల్లులను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డులు మరియు బిల్లుల వివరాలను సక్రమంగా నిర్వహించాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించడం జరిగింది.గత ప్రభుత్వం ,ప్రభుత్వ ఆసుపత్రుల విషయంలో నాడు-నేడు విధానంతో అభివృద్ధికి నిధులు ఇవ్వడం జరిగిందని, అదేవి ధంగా ప్రస్తుత ప్రభుత్వం కూడా ఆలోచించి ప్రభుత్వాసు పత్రులకు తగిన నిధులు ఇవ్వాలని ఆమె ఆకాంక్షిం చారు. ఆయా నిధులతో ఆసుపత్రి వెనుక భాగంలో ఉన్న ఖాళీ స్థలాన్ని బాగు చేసి,నూతన నిర్మాణాలు చేపట్టడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు.సిబ్బంది హాజరు విషయంలో రాత్రి వేళల్లో అందుబాటు విషయంపై ఆరా తీశారు.ఈ సమావేశంలో ఎంపీడీవో ఎస్.వెంకటరమణ, జడ్పిటిసి టి. ఉదయభాస్కరి,స్థానిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పుణ్యక్షేత్రమైన మోపిదేవికి బస్సు సర్వీసును పునరుద్దించండి



రేపల్లె, మేజర్న్యూస్: కృష్ణాజిల్లా మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానానికి గతంలో బస్సు సర్వీసు ఉండేదని ప్రస్తుతం బస్సు సర్వీసును రద్దు చేయడం వల్ల ఆంధ్ర తెలంగాణ ప్రాంతం నుంచి వచ్చే భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తద్వారా బస్ సర్వీస్ను పునరుద్ధరించి ప్రయాణికులకు మేలు చేకూర్చాలని పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో బుధవారం డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజశారు. ఈ సందర్భంగా పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ యడ్లపల్లి కిషోర్ బాబు మాట్లాడుతూ గతంలో పుణ్యక్షేత్రానికి ఉదయం సాయంత్రం బస్సు సర్వీస్ నడిపే వాళ్ళని తద్వారా ఆర్టీసీకి ఆ దాయం కూడా వచ్చేదని కొన్ని కారణాల వల్ల ఆ సెటిల్ సర్వీసును నిలిపివేయడం ద్వారా భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆదర్శ వేదిక కమిటీ సభ్యులు కే వెంకటేశ్వరరావు, జవహర్, సాయి కృష్ణమాచార్యులు, కొడాలి ఆనంద్, బి.వి. మోహన్ రావు, జి సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

# గుడ్డికాయలంకలో నవోదయం 2.0పై అవగాహన ర్యాలీ



రేపల్లె, మేజర్న్యూస్: గ్రామాలలో గ్రామాలలో నాటు సారా తయారీ అమ్మకం నిషేధం అన్న సంగతి ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్. సీఐ దివాకర్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని గుడికాయ లంక పంచాయతీ లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన నవోదయం 2.ఓ కార్యక్రమం లో భాగంగా రేపల్లె మండలం లో గుడికాయలంక గ్రామం సి కేటగిరీ లోఉన్నందున నాటు సారా రహిత గ్రామం గా చేయడానికి గ్రామ సచివాలయం లో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి గ్రామం లో ర్యాలీ నిర్వహించారు. గ్రామములో సారాయు తయారు చేయుట , వినియోగంచుట మొదలగు వివరములు మా కార్యాలయ ఫోన్ నెంబర్ :08648-222954 , సమాచారము అందించగలరనియు , వారి వివరములు గోప్యంగా ఉంచుతామని సిఐ తెలిపారు.ఈకార్యక్రమం లో రేపల్లె ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఎస్సై..రాజశ్రీ, గ్రామ సర్పంచ్ యరగల్ల శ్రీనివాసరావు, గుడ్డి.కాయలంక పంచాయతి కార్యదర్శినాగేశ్వరరావు,గ్రామవీఆర్వో .హరీష్, మహిళా పోలీస్ శ్రావణి, పేరం విష్ణు, గ్రామ పెద్దలు సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన ఆనందబాబు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అమృతలూరు మండలం ప్యాపర్రు గ్రామానికి చెందిన గోగినేని నగరాజ కుమారి క్యాన్సర్ వ్యాదితో బాధపడుతు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేఇంచుకున్నారు. చికిత్స కోసం అయిన బిల్లును వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం ఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు .తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కు రూపంలో మొత్తం రూ 2,01,201లు మంజూరు చేసి ఉన్నారు. మంజూరు అయిన మొత్తాన్ని గోగినేని నగరాజ కుమారి ఇంటికి వెళ్లి చెక్కు రూపం లో వేమూరు శాసనసభ్యులు ఆనందబాబు,బుధవారం అందించారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న ఉపాధి హామీ పనులు



రేపల్లె, మేజర్న్యూస్:రేపల్లె మండలంలో చెన్నుపల్లి వారిపాలెం గ్రామంలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వ్యవసాయ పనులు లేక కూలీలు ఉపాధిహామీ పనులు చేసేందుకు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. అధికారులు సైతం పనులను పర్యవేక్షిస్తూ కూలీల హాజరు శాతాన్ని పెంచేలా చర్యలు తీసుకుంటున్నారు. ఉపాధి కూలీలు పనులు చేసేసమయంలో తప్పకుండా జాగ్రత్తలు వహించాలని గ్రామ సర్పంచ్ ముత్తిరెడ్డి జయరామయ్య సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు చేయాలన్నారు. కొనసాగుతున్న ఉపాధి హామీ పనులుచేస్తున్న కూలీలకు కొలతల ప్రకారం కూలి అందజేయాలని సర్పంచ్ అధికారులకు తెలిపారు. ఆయన బుధవారం చెన్నుపల్లి వారిపాలెం గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి పనులను పర్యవేక్షించారు.

## ప్రారంభమైన పొగాకు వేలం



టంగుటూరు, మేజర్న్యూస్: మండల కేంద్రమైన టంగుటూరులోని పొగాకు బోర్డులో బుధవారం 2025 సంవత్సరానికి సంబంధించి పొగాకు వేలం ప్రారంభించారు. తొలిరోజు జరుగుమల్లి మండలం దావగూడూరు, చింతల పాలెం గ్రామానికి సంబంధించిన పొగాకు రైతులు 18 పొగాకు బెల్లను పొగాకు వేలమునకు తీసుకొని రాగా అందులో18 పొగాకు బెల్లు అమ్ముడుపోయినట్లు వేలం నిర్వహణ అధికారి అట్లూరి శ్రీనివా ఓసరావు తెలిపారు. అత్యధిక ధరరూ 280 కాగా అత్యల్ప ధరరూ, 280 పలికినట్లు శ్రీనివాసరావు తెలిపారు. తొలుత వేల మనకు ముందు పొగాకు బోర్డులో ప్రత్యేక పూజలు నిర్వహించారు..

# టిడిపి ప్రభుత్వంలో మహిళలకు సమూచిత స్థానం

## దర్శి ఏఎంసీ చైర్మన్‌గా దారం నాగవేణి

## డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సహకారంతో ఎన్నిక ఏకగ్రీవం



దర్శి, మేజర్‌న్యూస్:దర్శి మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు దారం సుబ్బారావు సతీమణి నాగవేణిని నియమిస్తున్నట్లు దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రకటించారు. దర్శిలోని డాక్టర్ లక్ష్మీ నివాసంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీల అధ్యక్షులు, ముఖ్య నేతలతో జరిగిన పార్టీ సమావేశంలో దారం నాగవేణి ఏకగ్రీవంగా మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు సహకారంతో నియమించినట్లు ఆమె ప్రకటించారు. దర్శి మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా నాగవేణిని నాయకు లందరూ ఆమోదించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతు కూటమి ప్రభుత్వంలో మహిళలకు సముచిత స్థానం ఇవ్వాలన్న సంకల్పంతోనే కీలకమైన మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని మన మహిళా నాయకురాలు నాగవేణి ని నియమించడం జరిగినట్లు ఆమె తెలిపారు. నియోజకవర్గం లోని పార్టీ నాయకులు, జనసేన, బిజెపి నాయకుల సంపూర్ణ సహకారంతో నాగవేణి నియామకం జరిగిందని ఆమె తెలిపారు. కాపు సామాజిక వర్గానికి చెందిన నాగవేణి నియామకం పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు పార్టీ నాయకుల అభిప్రా యాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ బాబు కి, టిడిపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ద్వారా మన జిల్లా అధ్యక్షులు నూక సాని బాలాజీ ద్వారా చైర్మన్ తో పాటు పార్టీలో కీలక నేతలను నెంబర్లుగా ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని డాక్టర్ లక్ష్మీ వివరించారు. ఈ సందర్భంగా దారం సుబ్బారావు నాగవేణి దంపతులు మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చిన మన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావుకి, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌కి, కడియాల రమేష్‌కి, నారపుశెట్టి పిచ్చయ్యకి నియోజకవర్గంలోని పార్టీ ముఖ్య నాయకులకు, జనసేన, బిజెపి నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా చంద్ర బాబు, పవన్ కళ్యాణ్‌కి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. తమకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసు కొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ప్రభుత్వ పథకాల ద్వారా రైతులకు సేవ చేస్తామని వారు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వర రావు, పిడతల నేమిలయ్య, కూరపాటి శ్రీను, బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, యాదగిరి వాసు, సీనియర్ నాయకులు శేఖర్ పంతులు, మాజీ ఎంపీపీ మందలపు వెంకటరావు , కాట్రాజు నాగరాజు, మాజీ జడ్పీటీసీ నాగరాజు, చెంచయ్య, రమణారెడ్డి, టిడిపి, జనసేన, బిజెపి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఏడాదిగా కనిపించని ఆచూకీ



పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని అన్నవరం గ్రామానికి చెందిన కొత్తపులి అంజిరెడ్డి మేనమామ గంగవరపు వెంకటేశ్వర్లు (65) గత ఏడాది నుండి కనబడడం లేదని గ్రామానికి చెందిన కొత్తపులి అంజిరెడ్డి తెలిపారు. గత ఐదు సంవత్సరాల నుండి అనేక పర్యాయాలు ఇతర ప్రాంతాలకు వెళ్లి తిరిగి వచ్చేవారని, అయితే ఈ పర్యాయం సంవత్సరం నుండి తిరిగి రాలేదని చెప్పారు. ఆచూకీ కోసం తమకు తెలిసిన అన్ని ప్రాంతాల్లో వెతికినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని పేర్కొన్నారు. ఆచూకీ తెలియజేసేవారు సెల్.8790941619కు సమాచారం అందించాలని కోరారు.



## పోలింగ్ బూతులు, ఓటర్ల జాబితా పక్కగా ఉండాలి

### – జిల్లా రెవెన్యూ అధికారి చిన్న ఓబులేసు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పోలింగ్ బూతులు, ఓటర్ల జాబితా పక్కగా ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి చిన్న ఓబులేసు సూచించారు. బుధవారం ప్రకాశం భవనంలో డిఆర్వో ఛాంబర్‌లో రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతినెల జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మీటింగ్ జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి ఒక్క ఓటుకు ఆధార్ అనుసంధానం చెయ్యటం జరుగుతుందని తెలిపారు. జిల్లా లోని పోలింగ్ స్టేషన్లు సరిగ్గా ఉన్నది లేనిది గుర్తించటం జరుగుతుందని, పోలింగ్ బూత్ కు 1400 ఓట్లు దాటితే వేరే కొత్త పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చెయ్యటం జరుగుతుందని, పొలిటికల్ పార్టీలు బిఎల్‌ఏలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఆర్డీవోలు లక్ష్మిప్రసన్న, కనిగిరి కేశవర్దన్‌రెడ్డి, స్పెషల్ డిప్యుటీ కలెక్టర్లు, ఎం.వి వెంకట శివ రామిరెడ్డి, ఎస్. జాన్సన్, ఏ.కుమార్, ఎస్. వరకుమార్, ఎం.వి సత్యనారాయణ, ఏవో శ్రీనివాసరావు, జిల్లా ఎలక్షన్ సెల్ సూపరంటెండ్ రాజ్యలక్ష్మి, పొలిటికల్ పార్టీల ప్రతినిధులు జనసేన నగర అధ్యక్షులు, కార్పొరేటర్ మలగా రమేష్, వైసీపీ దామరాజు క్రాంతి కుమార్, కాంగ్రెస్ ఎస్‌కె రసూల్, టీడీపీ వెంకటరావు, బీజేపీ బసినేపల్లి రాజశేఖర్, గుర్రం సత్యం ఆమ్ ఆద్మీ వేశపోగు సుదర్శన్, బిఎస్‌పి వెంకట స్వామి,తాసిల్దార్లు, ఎన్నికలఅధికార్లు రాజశేఖర్‌రెడ్డి, ఉపేంద్ర, పాల్గొన్నారు.

## వికాస్ హాస్పిటల్ వైద్యులకు సన్మానం



చీరాల, మేజర్‌న్యూస్: ప్రస్తుతం సమాజంలో పని ఒత్తిడితో పాటు శారీరక శ్రమ తగ్గి వ్యాయామం కుడా సరిగ్గా లేకపోవడంతో ఆరోగ్యంపై అప్రమత్తత లేకపోవటంతో ప్రజలు రోగాల భారిన పడుతున్నారని వికాస్ హాస్పిటల్స్ కార్డియాలజీ వైద్యులు డాక్టర్ డాక్టర్ బి.నాగరాజు అన్నారు. బుధవారం మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్ 46 వార్షికోత్సవం సందర్భంగా వికాస్ హాస్పిటల్స్ గుంటూరు వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం స్థానిక ఎంజిసి క్లాత్ మార్కెట్‌లో నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో కార్డియాలజీ వైద్యులు డాక్టర్ బి నాగరాజు, వ్యాస్క్యులర్ వైద్యులు డాక్టర్ నాగులపాటి సురేంద్ర, న్యూరాలజీ వైద్యులు డాక్టర్ సురేష్ బాబు లు శిబిరానికి హాజరై వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ మెడికల్ క్యాంపులో ఉచిత ఓపితోపాటు అవసరమైన వారికి కలర్ డాకులర్ ఈసీజీ జిఆర్బిఎస్ బిపి 2డి ఎకో పలు వైద్య పరీక్షలను నిర్వహించారు.చీరాల పరిసర ప్రాంతాల నుండి సుమారు 200 మందికి పైగా హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు.వీరికి వైద్య సేవలతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది.అయితే స్టాక్ మార్కెట్ చంద్రశేఖర్ విజ్ఞప్తి మేరకు తిరిగి మూడు నెలల్లో మెడికల్ క్యాంపును మరల చీరాలలో ఏర్పాటు చేస్తామని వికాస్ హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు. ఈ శిబిరంలో ఎంజిసి క్లాత్ మార్కెట్ అధ్యక్షులు వేముల చంద్రశేఖర్, సెక్రటరీ తాతా కుమార్ స్వామి, వైస్ ప్రసిడెంట్ గుర్రం రాఘవ,టిటి ఎంఎ అధ్యక్షులు వేణు గోపాల్, శ్రీమన్నారాయణ, శ్రీరాం రమేష్, పలువురు పాల్గొన్నారు.

## పూర్తిగా నాటు సారా నిర్మూలనకు కృషి చేద్దాం

### – అసిస్టెంట్ కమిషనర్ కె. విజయ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నాటు సారా నిర్మూలనకు కృషి చేయాలని అసిస్టెంట్ కమిషనర్ కె. విజయ సూచించారు. నాటుసారా నిర్మూలనలో భాగంగా ప్రారంభించిన నవోదయం 2.0లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ అధికారి చిన్న ఓబులేసు ఆధ్వర్యంలో లైన్ డిపార్ట్మెంట్స్ తో జిల్లా కో ఆర్డినేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ కె. విజయ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ షేక్ ఖాజా మొహియుద్దీన్, జిల్లా అటవీ అధికారి ఒంగోలు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ యర్రా వెంకట్, మార్కాపురం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ డి. బాలయ్య, ఇతర ఎక్సైజ్ అధికారులు, వివిధ మండలాల తహశీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 36 మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల రూరల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలో 36మందికి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన 41 లక్షల రూపాయలు విలువ చేసే చెక్కులను బుధవారం చీరాల నియోజకవర్గ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాద్ అందజేశారు. ప్రజల మెరుగైన ఆరోగ్యసేవలు అందించాలనే ఆశయంతో సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేస్తున్నారని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఏపీని కూటమి ప్రభుత్వం అభివృద్ధి బాటన నడుపుతుందని చెప్పారు. కార్యక్రమంలో చీరాల టీడీపీ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు, పురుషోత్తం, కౌన్సిలర్లు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్టీపి ప్లాంట్ నిర్మాణం నిలిపివేయాలి



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల దందుబాటులో నిర్మించాలని చూస్తున్న ఎస్టీపి ప్లాంట్ నిర్మాణం నిలిపివేసి దళిత గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని చీరాల సాధన సమితి నాయకులు ఎమ్మెల్యే మాల కొండయ్యకు వినతిపత్రం అందజేశారు. ఎస్టీపి ప్లాంట్ నిర్మాణంతో చుట్టు పక్కల ఉన్న దళిత ప్రాంతాల అభివృద్ధికి ఆటంకాలు ఏర్పడతాయ న్నారు. ఈ ప్రాంతంలో ఆక్రమణలకు గురవుతున్న ప్రభుత్వ భూములు, అసైండ్ భూములు, దేవాలయ భూములు, స్మశాన భూములు పరిరక్షించాలని వారు ఎమ్మెల్యేని కోరారు. కార్యక్రమంలో శీలం రవికుమార్, ఊటుకూరు వెంకటేశ్వర్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ఒంగోలు తహసీల్దార్‌పై కలెక్టర్‌కు నీలం ఫిర్యాదు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎస్సీ, ఎస్టీ కేసుల్లో రిలీఫ్ పర్టిక్యులర్స్ కలెక్టరేట్‌కు పంపకుండా బాధితుల్ని, క్యాస్ట్ సర్టిఫికేట్లు జారీ చేయకుండా ప్రజల్ని వేధిస్తున్న ఒంగోలు తహసీల్దార్ వాసుపై ఎస్సీ ఎస్టీ కేసు పెట్టాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు కలెక్టర్ తమీమ్ అన్సారియాకు వాట్సాప్ ద్వారా బుధవారం ఫిర్యాదు చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు ఇచ్చేందుకు కేసులకు సరిపడా నిధుల్ని ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం ఎప్పుడు నిధులిస్తే అప్పుడు బిల్స్ క్లియర్ చేసేందుకు తహసిల్దార్ ఆఫీసుల నుంచి బాధితుల వివరాలు తెప్పించుకున్నట్టు పేర్కొన్నారు. ఒంగోలు తహసిల్దార్ ఒక్కరే మూడు ఎస్సీ ఎస్టీ కేసుల్లో వివరాలు పంపలేదని, నెల రోజుల నుంచి బాధితులు ఆఫీసు చుట్టూ తిరుగుతున్నా, తహసీల్దార్ బాధితుల వివరాలు పంపలేదన్నారు. ఈ క్రమంలో సోమవారం ప్రభుత్వం బాధితుల అకౌంట్లో డబ్బులు జమ చేసిందని, తహసిల్దార్ కారణంగా బాధితులకు రిలీఫ్ నిలిచిపోయిందన్నారు. ఫిర్యాదు చూసిన కలెక్టర్ తమీం అన్సారియా స్పందించి రిలీఫ్ వివరాలు తెప్పించాలని, క్యాస్ట్ సర్టిఫికేట్లు జారీలో జాప్యం లేకుండా చూడాలని, తక్షణమే నివేదిక ఇవ్వాలని ఏఓను ఆదేశించారు.


**పురపాలక సంఘము - చీరాల**

**ఇ-ప్రొక్యూర్మెంటు టెండరు నోటీసు నెం.10/2024-25/JTO** **తేది: 19.03.2025**

**పనుల సంఖ్య : 26** **విలువ: రూ.371.71 లక్షలు**

1. ఇ-ప్రొక్యూర్మెంట్ మార్కెట్‌లో బిడ్ డాక్యుమెంట్లు లభ్యత ది.21-03-2025 ఉదయం గం॥ 10.30 నుండి ది.28-03-2025 ఉదయం గం॥ 11.00 వరకు (1 నుండి 11 పనులకు) ఇ-ప్రొక్యూర్మెంట్ మార్కెట్‌లో బిడ్ డాక్యుమెంట్లు లభ్యత ది.21-03-2025 ఉదయం గం॥ 10.30 నుండి ది.05-04-2025 ఉదయం గం॥ 11.00 వరకు (12 నుండి 26 పనులకు)
2. బిడ్ డాక్యుమెంట్లు స్వీకరించు ఆఖరి తేది. 28-03-2025 సాయంత్రం గం॥ 4.00 వరకు మరియు తెరచు తేది. 28-03-2025 సాయంత్రం గం॥ 4.30 వరకు (1 నుండి 11 పనులకు) బిడ్ డాక్యుమెంట్లు స్వీకరించు ఆఖరి తేది. 05-04-2025 సాయంత్రం గం॥ 4.00 వరకు మరియు తెరచు తేది. 05-04-2025 సాయంత్రం గం॥4.30 వరకు (12 నుండి 26 పనులకు)

**తదుపరి వివరముల కొరకు www.apeprocuremen.gov.in నుండి పొందగలరు.**

**ఫోన్ నెంబరు: 9849906605.**

కమిషనరు,
పురపాలక సంఘము, చీరాల.

## రైతులకు అధిక రుణాలు మంజూరు చేయండి: కలెక్టర్



బాపట్ల మేజర్ న్యూస్: వ్యవసాయంపై ఆధారపడిన జిల్లాలోని రైతులకు బ్యాంకర్లు అధిక రుణ సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బ్యాంకర్ల జిల్లా స్థాయి సమీక్షా సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ప్రాధాన్యత రంగాలు, ప్రాధాన్యత లేని రంగాలకు రుణాల పంపిణీలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు నూరు శాతం చేరుకోవాలని కలెక్టర్ అన్నారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్నందున నిరుపేదల జీవనోపాధి పెంచడానికి రుణ సౌకర్యం కల్పించాలన్నారు. బ్యాంకు అధికారులు మానవతా దృక్పథంతో పనిచేయాలని సూచించారు. నిరుపేదలకు ఎలాంటి అన్యాయం జరగకుండా రుణ పంపిణీకి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం విశ్వకర్మ, పీఎం సూర్య ఘర్, చేనేతలకు ముద్ర రుణాలు, అన్ని విభాగాల కార్పొరేషన్ రుణాలు, కిసాన్ డ్రోన్స్, ఎస్ ఎల్ ఎం పెండింగ్ దరఖాస్తులపై దృష్టి సారించాలన్నారు. గేదెల బీమా కొరకు పశుబీమా పథకం అమలుపై ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఉత్పత్తి రంగాల అభివృద్ధికి అధిక రుణాలు ఇవ్వాలని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో అన్ని రంగాలకు కలిపి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. వ్యవసాయ రంగానికి రూ.10,054 కోట్ల రుణాలు లక్ష్యం కాగా, డిసెంబర్ 31వ తేదీ నాటికి రూ.9,321 కోట్ల రుణాలు పంపిణీ చేశామన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు రూ.1,154 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా, డిసెంబర్ నాటికి రూ.862 కోట్ల రుణాలు ఇచ్చామన్నారు. ఇతర ప్రాధాన్యత రంగాలకు రూ.514 కోట్ల రుణాలు లక్ష్యం కాగా, డిసెంబర్ నాటికి రూ.168 కోట్లు పంపిణీ చేశామన్నారు. మిగిలినవి ఇతర రంగాలకు రుణాలు అందజేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా రూ.13,444 కోట్ల రుణాలు పంపిణీ చేయాలని బ్యాంకర్లకు లక్ష్యాలు నిర్దేశించగా 93.50 శాతానికి చేరినట్లు వివరించారు. డిసెంబర్ 31వ తేదీ నాటికి రూ.12,569 కోట్ల రుణాలు పంపిణీ చేశామన్నారు. గడిచిన రెండు నెలలు, రానున్న 20 రోజుల్లో నూరు శాతం లక్ష్యాలు చేరుకోవాలని తెలిపారు. కౌలు రైతులకు రూ.100 కోట్లు రుణాలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం 1. 89 లక్షల మంది కౌలు రైతులకు కార్డులు జారీ చేశామన్నారు. వారికి ప్రస్తుతం రూ.55 కోట్ల రుణం ఇవ్వగా, పంట రుణాలు అందించాలన్నారు. ఈ సమావేశం ఆర్.బి.ఐ ఎల్డీఓ అభిషేక్, నాబార్డ్ డీడీఎం రవికుమార్, ఎల్ డి ఎం శివకృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఎస్సై అహరోన్‌కు సెల్యూట్

- సకాలంలో పరీక్షా కేంద్రం వద్దకు రాని విద్యార్థినిని బైక్‌పై తీసుకొచ్చిన ట్రాఫిక్ ఎస్సై







మార్కాపురం, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది కలసి జిల్లాలో పదో తరగతి పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు. పరీక్షల సమయంలో అత్యవసర పరిస్థితులు ఎదురైతే సహాయం చేయడానికి జిల్లా ఎస్పీ ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేయటం జరిగింది. అందులో భాగంగా బుధవారం మార్కాపురం పట్టణంలో 9 గంటలకే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్న సమయంలో ఓ విద్యార్థి మాత్రం గర్ల్స్ ప్రభుత్వ హైస్కూల్‌లో పరీక్ష రాయాల్సి ఉండగా పొరపాటున బాయ్స్ జడ్పీహెచ్ స్కూల్ పరీక్ష కేంద్రానికి వచ్చింది. అక్కడికి వచ్చి చెక్ చేసుకోగా పరీక్ష కేంద్రం ఇక్కడ కాదని తెలియడంతో కంగారు పడి పరుగులు పెట్టడంతో పరీక్షా కేంద్రం వద్ద విధులు నిర్వహిస్తున్న మార్కాపురం ట్రాఫిక్ ఎస్సై అహరోను గమనించి ఆ విద్యార్థిని తన వాహనంపై పరీక్ష కేంద్రానికి సమయానికి చేర్చి పరీక్ష రాసేలా చేశారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థిని దించడంతో అక్కడున్న విద్యార్థులతోపాటు విద్యార్థుల ప్రత్యేక పోలీస్ టీమ్‌లు ఏర్పాటు చేసినందుకు జిల్లా ఎస్పీ సకాలంలో స్పందించిన ఎస్సైకి కృతజ్ఞతలు తెలియజేశారు. పరీక్ష వ్రాసే విద్యార్థులు ఎలాంటి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో పరీక్షలు జరిగే సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసివేసే విధంగా చర్యలు తీసుకున్నారు. పరీక్ష సమయంలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూస్తున్నారు. ప్రతిరోజు పరీక్ష పూర్తయ్యేవరకు సిబ్బంది అందరు అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తూ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా జరగడానికి పోలీస్ శాఖ తరపునుండి అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

## బాలికలను వేధిస్తున్న ఉపాధ్యాయుడు అరెస్ట్

- 14 రోజులు రిమాండ్‌కు ఒంగోలు తరలింపు
- డిఎస్పీ సాయి ఈశ్వర్ యస్వంత్



కనిగిరి, మేజర్‌న్యూస్: మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఉపాధ్యాయుడు రంగారెడ్డిని ఫోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యస్వంత్ తెలిపారు. ఉపాధ్యాయుడు రంగారెడ్డిని బుధవారం కనిగిరి కోర్టులో హాజరు పరచగా జడ్జి 14 రోజులు రిమాండ్ చెప్పగా ఒంగోలు జైలుకు తరలించడం జరిగిందన్నారు. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సైన్సు టీచర్‌గా పనిచేస్తున్న పాతూరుకు చెందిన దద్దనాల వెంకట రంగారెడ్డి అదే పాఠశాలలో చదువుతున్న మైనర్ బాలికను లైంగిక వేధింపులకు పాల్పడినట్లు బాధితురాలు తల్లి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు డిఎస్పీ తెలిపారు. సదరు విషయం పై రాస్తా కోస్తా చేయుచూ ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన వారిపై, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లోని విద్యార్థి, ఉపాధ్యాయుల విధులకు ఆటంకం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఏ సమస్య అయినా చట్టపరమైన చర్యల్లో మాత్రమే పరిష్కరించుకోవాలని చట్టాన్ని అధికమించి అతిక్రమించి ఎవరైనా చర్యలు చేపడితే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్పీ సాయి ఈశ్వర్ యస్వంత్ హెచ్చరించారు.

## రైతులు అభ్యున్నతికి కృషి చేస్తా



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి మార్కెటింగ్ యార్డ్ చైర్మన్‌గా టిడిపి సీనియర్ నాయకులు దారం సుబ్బారావు సతీమణి 19 వార్డు మున్సిపల్ కౌన్సిలర్ కృష్ణ వేణిని నియమించనున్నట్లు దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రకటించారు.డాక్టర్ లక్ష్మి నివాసంలో నియోజకవర్గంలోని ముఖ్య నేతలుతో సమావేశం అయ్యి కృష్ణవేణిని ఎ.యం.సి చైర్మన్‌గా ఏకగ్రీవంగా తీర్మానించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు పంపించారు. చైర్మన్‌గా తమ నియామకంకి కృషిచేస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, కడియాల రమేష్, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య ను దారం సుబ్బారావు, కృష్ణ వేణి దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుబ్బారావు, కృష్ణ వేణి దంపతులు మాట్లాడు తుడాక్టర్ లక్ష్మి నమ్మకాన్ని వమ్ము కాకుండా, పార్టీ బలోపేతంకి కృషి చేస్తామని, రైతులు అభ్యునతికి కృషి చేస్తామని, ప్రభుత్వ పథకాలు ద్వారా రైతులకు సేవచేస్తామని తెలిపారు.

## సింగరకొండలో పూజలు నిర్వహించిన పుల్లెల గోపిచంద్



అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండలో పద్మవిభూషణ్ పుల్లెల గోపీచంద్ బుధవారం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంకొల్లు మండలం నాగండ్లకు చెందిన ఈయన పద్మభూషణ్, రాజీవ్ కేవల్ రత్న అవార్డు, ద్రోణాచార్య అవార్డులు అందుకున్న ఈయన ప్రస్తుత ఇండియన్ బ్యాడ్మింటన్ కోచ్ గా హైదరాబాద్ లో స్థిరపడ్డారు. బుధవారం సాయంత్రం ప్రసన్నాంజనేయస్వామి ఆలయానికి వచ్చిన గోపీచంద్ దంపతులకు ఆలయ అధికారులు మర్యాదపూర్వక స్వాగతం పలికారు.ముందుగా ధ్వజస్తంభం వద్ద, అనంతరం గర్భాలయంలో పూజలు చేశారు. స్వామి వారి దర్శనానంతరం అర్చకులు ఆశీర్వచనం అందించారు. అనంతరం లక్ష్మీ నరసింహ సమిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోపిచంద్ దంపతుల వెంట బ్యాడ్మింటన్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి కరణం పున్నయ్యచౌదరి, పర్చూరు జోన్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కోటేశ్వరావు, అద్దంకి జోన్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ సుబ్బారావు, నేషనల్ క్వాలిఫైడ్ రిఫరీ భగవన్నారాయణ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా మాజీ కార్యదర్శి ముద్దన విష్ణుప్రసాద్ వున్నారు.

## సేవకు పురస్కారం



కనిగిరి, మేజర్‌న్యూస్: స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ హైటెక్ సిటీలో శిల్పా కళావేదిక నందు జరిగిన కార్యక్రమంలో ప్రజలకు సేవ చేసినందుకు, సంస్థకు సేవ చేసినందుకు ప్రపంచ ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ చేతులమీదగా గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మండ్ర ప్రవీణ్ కుమార్, ఎస్ఈఐఎఫ్ సెల్ఫ్ డిఫెన్స్ ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి కరాటే మాస్టర్ రాజేష్ ఖన్నాలు గౌరవంగా స్పదన సేవా పురస్కార్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబోస్ మాట్లాడుతూ సమాజంలో ప్రజల కోసం సేవా చేసే వారు రియల్ హీరోస్ అని అన్నారు. సమాజంలో సేవ చేసే ప్రతి ఒక్కరిని గౌరవించుకోవలసిన బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు గాను పురస్కారం దక్కిందన్నారు. ప్రతి ఒక్కరూ సేవా మార్గంలో ఉండాలని కోరారు. అవార్డు గ్రహీతలకు అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పలువురు అభినందనలు తెలిపారు.

## నిరాశ్రయులైన కుటుంబానికి కలెక్టర్ చేయూత



బాపట్ల, మేజర్‌న్యూస్: ఓ నిరుపేద కుటుంబానికి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చేయూతనందించారు. కర్లపాలెం మండలం పేరళి గ్రామానికి చెందిన దోమతోటి సందీప్ అనే యువకుడు ఎలక్ట్రిషన్ గా పనిచేస్తూ గత కొంతకాలం క్రితం విద్యుత్ స్తంభంపై విద్యుత్ షాక్ కు గురయ్యారు. సదరు వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడంతో ఆ కుటుంబం వీధిన పడింది. ఇటీవల మృతుని తల్లి ప్రజా విజ్ఞప్తుల వేదికలో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. చలించి పోయిన జిల్లా కలెక్టర్ ఇరువురి అధికారులను విచారణకు ఆదేశించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు దయనీయంగా ఉండడం, కుటుంబానికి జీవనోపాధి లేక ఇబ్బందులు పడటంతో ఎలాగైనా ఆ కుటుంబానికి సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు. మృతుని సోదరుడు దోమతోటి సునీల్ కుమార్ కు పొరుగు సేవల పద్ధతిలో ఉద్యోగాన్ని కల్పించి ఆ కుటుంబానికి అండచూపారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో కమాటీగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. తక్షణమే ఆ ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ స్వయంగా సునీల్ కుమార్ కు అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబం జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కి కృతజ్ఞతలు తెలిపింది. జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని జె రాజదిబోరా, తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన ఎమ్మెల్యే బిఎన్ విజయ్‌కుమార్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులకు జరిగిన క్రీడా పోటీలలో పాల్గొన్న సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.యన్.విజయ్ కుమార్ గాయపడ్డారు. క్రికెట్ మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ కింద పడిపోవడంతో ఆయన ముఖానికి గాయాలయ్యాయి. వెంటనే వైద్యులు ప్రాథమిక చికిత్స అందించారు. కుట్లు వేయవలసి ఉండటంతో ఆయనను ఆసుపత్రికి తరలించారు.

# నీటి ఎద్దడి నివారణకు సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి: కలెక్టర్



బాపట్ల మేజర్‌న్యూస్: జల జీవన్ మిషన్ క్రింద జిల్లాకు 149 కోట్ల రూపాయలతో 337 పనులు మంజూరు అయ్యాయని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో డిస్టిక్ వాటర్ శానిటేషన్ మిషన్ జిల్లా స్థాయి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ క్రింద ప్రభుత్వం మంజూరు చేసిన పనులకు టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అధికారులకు చెప్పారు. జిల్లాలోని సమగ్ర నీటి సరఫరా పథకాలను, త్రాగు నీటి బోర్ల మరమ్మతులు చేపట్టడానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలోని త్రాగునీటి పథకాలను మరమ్మత్తులు చేపడ్డానికి గుంటూరు, ప్రకాశం జిల్లా పరిషత్ 15 ఆర్థిక సంఘం నిధులు ఎంత వచ్చాయి ఎంత విడుదల చేశారనే విషయాలను సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. అలాగే త్రాగునీటి పథకాలకు బోర్ల మరమ్మత్తులకు గ్రామ స్థాయిలో పంచాయతీలకు 15 ఆర్థిక సంఘం నిధులు ఎంత మంజూరయ్యాయి అనే విషయాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా పంచాయతీ అధికారిని కలెక్టర్ ఆదేశించారు గ్రామ పంచాయతీలో మురుగునీటి కాలువల నిర్మాణాలకు గ్రామ పంచాయతీకి 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసే విధంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా మంచినీటి పథకాలను సాగర్ కాలువ ద్వారా పూర్తిస్థాయిలో నింపుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈసమావేశంలో జిల్లా గ్రామీణ నీటిసరఫరా శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ అనంత రాజు, జిల్లా పంచాయితీ అధికారి ప్రభాకర్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధా మాధవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, గుంటూరు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఇఓ కృష్ణ, ప్రకాశం జిల్లా పరిషత్ డిప్యూటీ సీఇఓ బాలమ్మ పాల్గొన్నారు.

## డాక్టర్ కప్పగంతుల మధుసూదన్‌కు కుర్రా కోటి సూర్యమ్మ స్మారక సాహిత్య జీవిత సాఫల్య పురస్కారం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాకు చెందిన సాహితీవేత్త కవి విమర్శకులు మార్కాపురం శ్రీ సాధన సాహితీ వేదిక కన్వీనర్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ శాస్త్రికి 2025 ఉగాది సందర్భంగా కుర్రా కోటిసూర్యమ్మ స్మారక సాహిత్య జీవిత సాఫల్య పురస్కారానికి ఎంపిక చేసినట్లు శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు కుర్రా ప్రసాద్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ మాతృమూర్తి పేరిట రాష్ట్రస్థాయి లో సాహిత్య సాంస్కృతిక రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రతిభా వంతులకు రెండు దశాబ్దాలకు పైగా ప్రతి సంవత్సరం అందిస్తున్న ఈ విశిష్ట పురస్కారానికి ఈ సంవత్సరానికి డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ శాస్త్రి ని ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఒంగోలులోని కాపు కళ్యాణ మండపంలో ఈనెల 29వ తేదీ శనివారం ఉదయం జరుగనున్న శ్రీకృష్ణదేవరాయ ఉగాది కవితా మహోత్సవంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేయనున్నట్లు ప్రసాద్‌బాబు వెల్లడించారు.

# మహిళా మనోబలానికి మచ్చుతునక సునీతా విలియమ్స్




ఒంగోలు, మేజర్‌న్యూస్: తొమ్మిది రోజుల ప్రయాణం కోసమని వెళ్ళి, తొమ్మిది నెలల పాటు అంతరిక్షంలోనే ఉండి నేడు అవనికి తిరిగి వచ్చిన సునీతా విలియమ్స్ మహిళాలోకానికి స్ఫూర్తి అంటూ ఆంధ్రప్రదేశ్ మహిళాభ్యుదయ సమితి అధ్యక్షురాలు తేళ్ళ అరుణ కొనియాడారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న మహిళాభ్యుదయ సమితి కార్యాలయంలో మహిళాభ్యుదయ సమితి, నరసం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం) సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అరుణ పైవిధంగా స్పందించారు.మహిళాశక్తిని లోకానికి చాటిన ఈ సంఘటన ప్రపంచ మహిళలందరికీ గర్వకారణమని ఆమె అన్నారు. నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి మాట్లాడుతూ సముద్ర ఉపరితలం మీద భూమికి చేరుకున్న ఆమెను అభినందించడానికా అన్నట్లుగా చుట్టూ పదుల సంఖ్యలో చేరుకున్న డాల్ఫిన్‌లను సోషల్ మీడియాలో చూడటం సంతోషం కలిగించిన దృశ్యంగా ఆమె అభివర్ణించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆమె ఆగమనాన్ని స్వాగతించి అందరూ అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో మారేపల్లి సూర్యకుమారి, నాళం నరసమ్మ, బీరం అరుణ, గుంటూరు శ్రీదేవి, మలాన్ భాను, సి.హెచ్.కనకదుర్గ, పి.నాగేంద్రమ్మ, మహిళాభ్యుదయ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# భూములు ఇచ్చే ప్రసక్తే లేదు: కరేడు రైతులు




ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడులో భారత్ పెట్రోలియం సంస్థ, సోలార్ కంపెనీల కు భూములు ఇచ్చే ప్రసక్తే లేదని కరేడు గ్రామ రైతులు ఆగ్రామ దేవత పోలేరమ్మకు టెంకాయలు కొట్టి మా గ్రామాన్ని,మా భూములను కాపాడాలని అమ్మవారికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు మిరియం శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాటకీయంగా రైతుల భూములను అరకొర నష్టపరిహారం చెల్లించి భూములు కాజేయటా నికి ప్రయత్నాలుచేస్తున్నారని, ముఖ్యమంత్రి కందుకూరు బహిరంగసభలో రైతులు భూములు ఇచ్చి సహకరించాలని ప్రకటించటంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, ప్రభుత్వ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని శ్రీని వాసులు కోరారు. ఈ కార్యక్రమంలో కుంకాల రామ సుబ్బారెడ్డి, చేజర్ల వెంకటరెడ్డి, కరేడు మాజీ సర్పంచ్ సుబ్బారావు, దారా శ్రీనివాసులు, కొల్లి కోటయ్య, బిట్రగుంట కిష్టయ్య, హరిబాబు, ఆళ్ల సుబ్బారెడ్డి, కసుకుర్తి సుబ్బారావు, వాక రాజశేఖర్ రెడ్డి, బాపట్ల వెంకయ్య, మిడసల రమణయ్య, నాలం కోటయ్య, ఎం.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో ఉద్యమిద్దాం

### ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్: భూస్వామ్య కుటుంబంలో పుట్టి, ఆ భూస్వాముల దురాగతాలపై తుపాకీ నెక్కుపెట్టి, పటేల్ పట్వారీల దారుణాలకు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు మల్లు స్వరాజ్యం అని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి అన్నారు. మాజీ శాసన సభ్యులు, మహిళా ఉద్యమ నేత, తెలంగాణ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం తృతీయ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం మహిళలు సనాతన సాంప్రదాయాలకు కట్టుబడి ఇంటి నుండి బయటకు రాలేని స్థితిలో ఆయుధాలు పట్టి, సాయుధ పోరాటంలో నిలిచిన వీరమాత మల్లు స్వరాజ్యం అని అన్నారు. తుపాకీని పట్టి గుర్రంపై స్వారీ చేస్తూ అవకాశం ఇస్తే మహిళలు అన్నింటి ముందుంటారని స్వరాజ్యం నిరూపించారని తెలిపారు. మహిళలకు సమాన హక్కులు కల్పించాలని, మహిళలను అణిచిపెట్టే పితృస్వామ్య భావజాలంపై ఉద్యమించిన స్వరాజ్యం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు సుదీర్ఘకాలం మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారని తెలిపారు. ఆమె స్ఫూర్తితో ఉద్యమాలు సాగిద్దామని అన్నారు. ముందుగా స్వరాజ్యం చిత్రపటానికి ఐద్వా సీనియర్ నాయకురాలు వై.ఆంజనీదేవి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు బి.గోవిందమ్మ, కె. రాణి, పి. లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీ



తర్లుపాడు, మేజర్ న్యూస్: మండలంలో ప్రభుత్వ పాఠశాలలో జరుగు తున్నటువంటి 2024-25 సంవత్సరానికి సంబంధించి 10వ తరగతి పరీక్ష సరళిని ఫ్లైయింగ్ స్క్వాడ్ టీ.వీ సుబ్రహ్మణ్యం, పరిశీలిం చారు. మండలంలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగాజరుగుతున్నాయని పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం, త్రాగునీరు, మౌలిక వసతులు ఏర్పాట్లు పరిశీలించారు. ఈ పరీక్ష కేంద్రంలో 158 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 157 మంది విద్యార్థులు హాజరయ్యారు అని తెలిపారు. వేసవి ఎండల దృష్ట్యా విద్యార్థులు ఏదైనా అస్వస్థ గురైన తక్షణమే వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌లకు అవకాశం ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఆయన వెంట పి.శ్రీనివాసరావు ఏఆర్ ఎస్ఐ పాల్గొన్నారు.

## స్వచ్ఛత ట్రాక్టర్లను ప్రారంభించిన ఎరిక్షన్



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్దారవీడు పంచాయతీ, సుంకేసుల పంచాయతీలకు స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా ట్రాక్టర్‌లను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

### – మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం పదో తరగతి హిందీ పరీక్ష కేంద్రాన్ని మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్ తనిఖీ చేశారు. విద్యార్థులు పరీక్ష రాస్తున్న తీరును ఆడిగి తెలుసుకున్నారు. సౌకర్యాల పట్ల ఆరా తీశారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. సబ్ కలెక్టర్ వెంట డిప్యూటి తహశిల్దార్ నలగాటి మల్లికార్జున నాయుడు ఉన్నారు. అలాగే జరుగుతున్న హిందీ పరీక్షకు గాను యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రెయిన్బో ఉన్నత పాఠశాల, చైతన్య ఉన్నత పాఠశాల, ప్రభుత్వ గిరిజన గురుకుల బాలుర పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాల, నలంద ఉన్నత పాఠశాల, కృష్ణవేణి ఉన్నత పాఠశాలలలో కలిపి మొత్తం 899 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 11 మంది గైర్హాజరై 888 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈవో పి.ఆంజనేయులు తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. మంచినీటి సౌకర్యం, విద్యుత్, వైద్యం తదితర సౌకర్యాలు కల్పించామన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసినట్లు తెలిపారు.మొత్తం మీద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్ష నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

## పని భారం తగ్గించాలని ఎంపిడివోకు పంచాయతీ కార్యదర్శులు వినతి



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పని భారం తగ్గించి, పని ఒత్తిడి ద్వారా ఉపశమనం కలిగించాలని మండలంలోని పంచాయతీ కార్యదర్శులు బుధవారం స్థానిక ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రంలో ప్రభుత్వము ప్రభుత్వము పని భారం తగ్గించి పని ఒత్తిడి ద్వారా ఉపశమనం కలిగించాలని, ప్రభుత్వం చేస్తున్నటువంటి పలు రకాల సర్వేల నుండి ఉపశమనం కలిగించి పని వద్దులే తగ్గించాలని, ఈ విషయమును ఎంపీడీవో సంబంధిత జిల్లా కలెక్టర్‌కు తెలియపరచి మా సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు.

## రోటరీ ఆధ్వర్యంలో 450వ రక్తదానం



అద్దంకి, మేజర్‌న్యూస్:రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో 450 వరకు ప్రధాన కార్యక్రమం బుధ వారం జరిగింది. రక్తహీనత సమస్యతో బాధపడుతున్న పట్టణానికి చెందిన కొత్తమాసు లక్ష్మీ కోటేశ్వరమ్మ(70) కు వైద్యులు అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం ఎక్కించ వలసినదని చెప్పగా, రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో, రోటరీ బ్లడ్ బ్యాంకు డైరెక్టర్, కార్యదర్శి చుండూరి మురళీసుధాకరరావు సహకారంతో బలిజపాలెం సచివాలయ ఉద్యోగి చిన్ని శ్రీనివాసరావు రక్త దానం చేశారు. ఇది చుండూరి మురళీ సుధాకరరావు ప్రోత్సహించి,రోటరీ ద్వారా చేయించిన 450 వ రక్తదానం. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, పూర్వ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## బజాజ్ ఎలక్ట్రికల్ నూతన ఆటోను ప్రారంభించిన ఎంవిఐ మాధవరావు



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని కాలేజీ రోడ్ల గల బాలాజీ బజాజ్ ఆటో షోరూమ్‌లో నూతనంగా అత్యాధునిక సాంకేతికలతో కూడిన బజాజ్ ఎలక్ట్రికల్ ఆటోలను మార్కాపురం మోటార్ వాహన తనిఖీ అధికారి మాధవరావు బుధవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు లైసెన్సులు తప్పనిసరిగా కలిగి ఉండాలని, రోడ్డు ప్రమాదాలపై అవగాహన పెంపొందించుకోవాలని ఆయన డ్రైవర్లను కోరారు. ఈ సందర్భంగా బాలాజీ ఆటోమో టివ్స్ ఎండి నాయిడి వీరయ్య చౌదరి మాట్లాడుతూ ఈ ఎలక్ట్రికల్ ఆటో ఒకసారి చార్జింగ్ పెట్టినట్లయితే 251 కిలోమీటర్ల వరకు వస్తుంది అని ఆయన అన్నారు,. ఈ కార్యక్రమంలో ఏఎస్ఎం కృష్ణ ప్రియ, జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, బజాజ్ ఫైనాన్స్ ప్రతినిధులు రమణారెడ్డి పాల్గొన్నారు.

## రాతి ముఖ మండప నిర్మాణానికి రూ.1,01,116లు విరాళం



అద్దంకి, మేజర్‌న్యూస్: శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ రాతి ముఖమండపం నిర్మాణానికి దాత రూ. 1,01,116లు విరాళం అందించారు. ప్రకాశం జిల్లా మద్దిపాడు కు చెందిన యండ్రపాటి ఆనంద్ కుమార్(బుల్లి) ధర్మపత్మి పద్మావతి ఈ విరాళం ను ఆలయ అధికారులకు బుధవారం అందించారు.

# 50 శాతం రాయితీపై వ్యవసాయ పనిముట్లు




సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేర్నమిట్ట-1, మంగమూరు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు మండల వ్యవసాయ అధికారిణి పి.పావని ఆయా గ్రామాల రైతులతో సమావేశం జరిపి రైతులు సాగుచేసిన పంటలకు ఈ పంట నమోదు, ఈకేవైసీ రబీ సీజనులో పూర్తయిందని తెలిపారు. ఆయా జాబితాలను సోషల్ ఆడిట్ గ్రామ సభల ద్వారా రైతులందరికి తెలియపరిచామన్నారు. ప్రస్తుతం రైతులకు 50శాతం రాయితీపై ప్రభుత్వం వ్యవసాయ పనిముట్లు అందిస్తుందని, కావలసిన రైతులు అవసరమైన పత్రాలను తీసుకొని రైతు సేవా కేంద్రాలలోని గ్రామ వ్యవసాయ సహాయకుల్ని కలవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా మంగమూరులో సాగు చేసి ఉన్న శనగ పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వి.వి.శేషమ్మ పాల్గొని ప్రస్తుతం సాగు చేసి వున్న శనగ పంటలో యాజమాన్య పద్ధతులు గురించి తెలియజేశారు. రైతులు పలు పంటలలో అడిగిన సందేహాలను నివృతి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎస్.వెంకటరావు, కె.వి.సుబ్బారెడ్డి పేర్నమిట్ట, మంగమూరు గ్రామాల వ్యవసాయ సహాయకులు సి.జానకి, ఎం.సౌజన్య, ఆయా గ్రామాలు రైతులు పాల్గొన్నారు.

## చేనేత కుటుంబాల్లో వెలుగు నింపిన కూటమి ప్రభుత్వం: దివి రాంబాబు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని చేనేత కుటుంబాలకు లకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ వాగ్దానాన్ని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు అని రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు, ఆరుంభాకా చేనేత సొసైటీ అధ్యక్షులు దివి రాంబాబు అన్నారు.చేనేత కార్మికుల ఇళ్ళ కు 200 యూనిట్ల కరెంటు ఉచితం రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా చేనేత కార్మికులు బుధవారం చెరుకుపల్లిలో బాణాసంచ కాల్చి, స్వీట్లు పంచిపెట్టుకున్నారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ చేనేత కార్మికుల అందరి తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ లోకేష్, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నాం అన్నారు.చేనేత కుటుంబాలకు ఎంతో ఆనందకరమైన విషయం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, నారా లోకేష్ ఎన్నికల ముందు చేసిన వాగ్దానానికి కట్టుబడి ఈరోజు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకము అమలుకు క్యాబినెట్ ఆమోదం ముద్ర వేయడం హర్షనీయం. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, నీటి సంఘాల డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్షులు ఎం ఆర్ కే మూర్తి, చెరుకుపల్లి టౌన్ టిడిపి అధ్యక్షులు నాగుల పున్నారావు, సాయి రాజేంద్ర సొసైటీ అధ్యక్షులు దివి శ్రీనివాసరావు, విన్నకోటి రామారావు, ఓరుగంటూ భావన ఋషి, పెనుమర్తి రత్తయ్య, అందే సాంబశివరావు, కందుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ పరిధిలో 12 సౌర విద్యుదుత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు



అద్దంకి, మేజర్‌న్యూస్: అంచనా వ్యయం రూ.92.25 కోట్లు. వ్యవసాయానికి 9 గంటల నిరంతర విద్యుత్తు సరఫరాకు నూతన సంస్కరణలు. ప్రధానమంత్రి కుసుమ్ (కిసాన్ ఊర్జా సురక్ష ఏవం ఉద్దాన్ మహాభియాన్ యోజన) పథకం లో భాగంగా వ్యవసాయానికి తొమ్మిదిగంటల నిరంతర విద్యుత్తు సరఫరా అందించేందుకు ఆశాఖ నూతన సంస్కరణలు చేపట్టింది. 33/11 విద్యుత్తు ఉపకేంద్రాల వద్ద సౌర పలకల ద్వారా విద్యుత్తు ఉత్పత్తి చేసేందుకు కసరత్తు చేస్తుంది. ఈరకమైన ఉత్పత్తిని 11కేవీ ఫీడర్ల ద్వారా వ్యవసాయ విద్యుత్తు మోటార్లకు అందిస్తారు. జిల్లాలోవ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు అధికంగా ఉన్న అద్దంకి డివిజన్ పరిదిలో తొలిసారిగా 12 విద్యుత్తు ఉపకేంద్రాలను ఎంపిక చేశారు. ఒక్కో ఉపకేంద్ర పరిధిలోని వ్యవసాయ విద్యుత్తు వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని అవసరమైన మెగావాట్ల ను నిర్ణయించారు. ఈ ప్రకారంగా 12 ఉపకేంద్రాల పరిధిలో-మొత్తం 20.5 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేయాలని నిర్ణయించారు. ఒక్క మెగావాట్ విద్యుదుత్పత్తి కోసం కావలసిన భూమి 4.5 ఎకరాలు ఒక్కోమెగావాట్ విద్యుదు త్పత్తికి అయ్యే ఖర్చు రూ. 4.5 కోట్లు. ఈ లెక్కన 20.5 మెగావాట్ల విద్యుదుత్పత్తికి గాను రూ.92.25 కోట్లు ఖర్చు కాగలదని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ వ్యవహారం అంతా టెండరు దశలో ఉన్నట్లు విద్యుత్తు ఈఈ నల్లూరి మస్తాన్ రావు, డీఈఈ దామోదర, జేఏఓ రమేష్, వెల్లడించారు.

**12 సౌర విద్యుదుత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు...**

విద్యుత్తు ఉపకేంద్రం చుట్టూ రెండు కి.మీ పరిదిలో అనువైన ప్రైవేటు వ్యక్తుల భూముల్ని కౌలుకు తీసుకుని అందులో సౌరశక్తి పలకలను ఏర్పాటు చేస్తారు. ఒక్కో మెగావాట్ విద్యుదుత్పతి కోసం 4.5 ఎకరాల భూమి అవసరం. ఆయా భూములకు ఎకరాకు ఏడాదికి రూ.31 వేలు కౌలు చెల్లిస్తారు. ప్రతి రెండేళ్ల కొకసారి ఐదుశాతం కౌలుపెంచే విధంగా ఒప్పందం కుదుర్చుకోనున్నారు.

## ఉపాధి పథకంలో అవకతవకల్లో రూ.47.32 లక్షలు రికవరీ

నగరం, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన 514 పనుల్లో ఎన్నో అవకతవకలు చోటుచేసికొని, లక్షలాది రూపాయిలు దారిమళ్ళినట్లు తనిఖీ అధికారులు గుర్తించారు. వాటిలో ముఖ్యంగా చేసిన పనుల కొలతల్లో తేడాలు, వేసిన రోడ్లు లేకపోవడం, గ్రామాంతరం వెళ్ళిన వారికి మస్టర్లలో నమోదుచేసి నగదు పంపిణీ చేయటం, పనులు చేయకపోయినా చేసినట్లు రికార్డులు సృష్టించటం, కూలీలు రాకపోయినా వచ్చినట్లు మస్టర్లు వేయటంలాంటి ఆసక్తికరమైన విషయాలు చోటుచేసికొన్నట్లు తనికీ అధికారులు గుర్తిం చారు. ఇటీవల స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనులపై నిర్వహించిన 17వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదికలో 2023వ సంవత్సరం ఏప్రిల్ నుంచి 2024వ సంవత్సరం మార్చి వరకు జరిగిన పనులపై ఎంపీడీఓ బొర్రా శ్రీనివాసరావు అందజేసిన వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. మండలంలో 27 గ్రామ పంచాయితీలుండగా బెల్లంవారిపాలెంలో కేవలం రూ.5,068ల విలువగల పనులు చేపట్టి పూర్తిచేశారు. న్యూ అంబేద్కర్ నగర్ పంచాయితీలో అసలు పనులే చేపట్టలేదు. ఒక కోటి 4 లక్షల 58 వేల రూపాయిలతో చేపట్టిన పనులకు రూ.47 లక్షల 32 వేలు రికవరీకి అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగా సిరిపూడిలో రూ.54,269లు, జిల్లేపల్లిలో రూ.1,93,961లు, నగరంలో రూ.14,938లు, ఉల్లిపాలెంలో రూ.9,869లు, మంత్రిపా లెంలో రూ.93,797లు రికవరీకి ఆదేశించారు. తోటపల్లిలో రూ.5,06,476లు, ధూళిపూడి సౌత్‌లో రూ.7,299లు, మీసాలవారిపాలెంలో రూ.13,661లు, సజ్జావారిపాలెంలో రూ.1,22,834లు, ఈదుపల్లిలో రూ.5,62,337లు రికవరీకి ఆదేశించారు. పెదమట్లపూడిలో రూ.512లు, చిరకాలవారిపాలెంలో రూ.3,382లు, ఏలేటిపాలెంలో రూ.7,745లు, తాడివాకవారిపాలెంలో రూ.4,98,340లు, ధూళిపూడి నార్త్‌లో రూ.6,226లు, పెద్దవరంలో రూ.4,636లు, వెనిగళ్ళవారిపాలెంలో రూ.2,08,366లు, బోరమాదిగపల్లిలో రూ.13,636లు, కొలగానివారిపాలెంలో రూ.10,521లు రికవరీకి ఆదేశిం చారు. చినమట్లపూడిలో రూ.14,64,319లు, పెదపల్లిలో రూ.11,402లు, అద్దంకివారిపాలెంలో రూ.1,032లు, అల్లపర్రులో రూ.1,64,714లు, పమిడిమర్రులో రూ.27,606లు, పూడివాడలో రూ.6,30,131లు సంబంధిత ఫీల్డు అసిస్టెంట్ల నుంచి రికవరీ చేయనున్నారు.

## ఇత్తడి ధ్వజ స్తంభానికి సంప్రోక్షణ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: దాతల సహకారంతో ధ్వజస్తంబంకు ఇత్తడి కవచ శుద్ధి కార్యక్రమాలు నిర్వహించామని శివాలయం అర్చకులు వాసు శర్మ అన్నారు. కర్లపాలెం అగ్రహారంలోని శ్రీ గంగా గౌరీ సమేత బదరి కేదారేశ్వర స్వామి శివాలయంలో ధ్వజ స్తంబంకు ఇత్తడి కవచముల శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతిపూజ, మండపారాధన, రుద్రాభిషేకం, పుణ్యాహవాచన,గణపతి, నవగ్రహ, రుద్ర హెూమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పవన్ శర్మ ,తునుగుంట్ల రామ్మోహన్ రావు,పానుగంటి హరినాదబాబు, కృష్ణమూర్తి ,భరత్ ,మంతెన నాగవర్మరాజు,ఉప్పె నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

## సికిల్ షెల్ ఎనిమియా ప్రోగ్రాం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద బొమ్మ లాపురం గ్రామంలో సికిల్ షెల్ ఎనిమియా ప్రోగ్రాం ఆఫీసర్ కె.రాహుల్ చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలోని తూర్పు బొమ్మలాపురం, పెద్ద బొమ్మలాపురం గ్రామాలలో సందర్శించారు. ఈ సందర్భంగా పెద్ద బొమ్మలాపురం సచివాలయం పరిధిలో సికిల్ షెల్ ఎని మియా పరీక్షలు ఎన్ని చేశారు, యాప్ నందు ఎన్ని అప్ లోడ్ చేసారు, ఎన్ని కార్డులు డిస్ట్రిబ్యూ షన్ చేసారని సిబ్బందిని అడిగి తెలుసుకోవటం జరిగి నది. ఆన్‌లైన్ ఎంట్రీపై అవగాహన కల్పించారు. తూర్పు బొమ్మలాపురం గిరిజన గూడెంను సందర్శించి ప్రజలకు సికిల్ షెల్ ఎనిమియా గురిం చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో యం.పి.హెచ్.ఈ.ఓ బి.శ్రీకాంత్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మత్స్యకారుడి మృతి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: వేట చేస్తూ ప్రమాదవశాత్తో మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన మండలంలోని దిండి పరిశావారిపాలెంలో బుధవారం జరిగింది. అడవుల దీవి ఇన్చార్జి ఎస్ఐ కె. తిరుపతిరావు తెలిపిన వివరాల ప్రకారం నిజాంపట్నం గ్రామానికి చెందిన ఓడుగు నాగ వర్మ (24) యువకుడు బుధవారం ఉదయం పరిశావారిపాలెం సముద్ర తీరంలో ఊసవల వేటకు వెళ్లి మధ్యాహ్నం సమయంలో అలలు ఉద్రిక్తతకు అదుపుతప్పి ప్రమాదవశాత్తో సముద్రంలో మునిగి మృతి చెందాడని ఆయన తెలియజేశారు. మృతుడి తండ్రి నాగబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మృతదేహన్ని పోస్ట్మార్టన్ నిమిత్తం కోసం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు పంపినట్లు ఆయన తెలియజేశారు.



## మంచినీటి వసతి కల్పించండి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని క్రిస్టియన్ పాలెంలో మంచినీటి వసతి కల్పించాలని సిపిఎం ప్రజా చైతన్య యాత్ర బృందం డిమాండ్ చేసింది. ప్రజా చైతన్య యాత్రలలో భాగంగా క్రిస్టియన్ పాలెంలో పర్యటించారు. రామతీర్థం రిజర్వాయర్ ద్వారా జిల్లాలోని అనేక ప్రాంతాలకు మంచినీటి సరఫరా జరుగుతున్నా రిజర్వాయర్ కిందనే ఉన్న చీమకుర్తిలోనే ఉన్న క్రిస్టియన్ పాలెం, ఇతర శివారు ప్రాంతాలకి మంచి నీటి వసతి లేకపోవడం సిగ్గుచెటన్నారు. మంచినీటి వసతి లేని ప్రాంతాలకి మంచినీటి వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాఅభివృద్ధికి 10వేల కోట్లు కేటాయించాలని 20న ఒంగోలు కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూసపాటి వెంకటరావు, మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, మండల నాయకులు తొట్టెంపూడి రామారావు పాల్గొన్నారు.

## చీమకుర్తి దేవస్థానానికి ఉత్సవమూర్తులు సమర్పణ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ అభయాంజనేయస్వామి దేవస్థానానికి శ్రీరాముల వారు, సీతమ్మవారు, లక్ష్మణస్వామి, శ్రీ అభయాంజనేయ స్వామివార్ల ఉత్సవ మూర్తులను దాతలు బూచేపల్లి నాగలక్ష్మి కుమారుడు రిలాసారెడ్డి, కుమార్తె హాసిని రెడ్డి దేవస్థాన కమిటీకి సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ పుత్తూరు ఆంజనేయులు, దేవస్థాన అర్చకులు శ్రీధర్‌శర్మ మాట్లాడుతూ దాతలు సమర్పించిన ఉత్సవమూర్తులతో వచ్చే (చైత్ర శుద్ధ నవమి) శ్రీరామనవమికి శ్రీరాముల వారి కళ్యాణం నిర్వహించుటకు కమిటీనిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.

## కొర్రపాటివారిపాలెం గ్రామంలో సీసీ రోడ్లు నిర్మాణం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొర్రపాటి వారి పాలెం గ్రామంలో సిసి రోడ్లు నిర్మాణం శరవేగంగా చేస్తున్నారు. రోడ్లు నిర్మాణ పనులను ఒంగోలు డివిజన్ ఈఈ వై.కోటేశ్వరరావు, ఏఈ వెంకటేశ్వర్లు రోడ్డు నిర్మాణం పరిశీలించారు. గ్రామానికి చెందిన తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు మాట్లాడుతూ దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి సహకారంతో, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి ఎంపి నిధులతో సిసి రోడ్లు నిర్మాణం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొరపాటి శ్రీదేవి రామయ్య పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం పరిశుభ్రతకు ప్రాధాన్యత

### యువనేత చెరుకుపల్లె వెంకటరెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పలపాడు పంచాయతీ పరిధిలోని బొమ్మినేనిపల్లె సమీపంలోని యస్టి కాలనీ యందు బుధవారం మండల తెలుగుయువత ప్రధానకార్యదర్శి చెరుకుపల్లె వెంకటరెడ్డి అధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఎస్టీ కాలనీలో రహదారుల వెంబడి పిచ్చిమొక్కలు పెరిగి ప్రమాదకరంగా ఉన్నట్లు స్థానిక ఎస్టీ కుటుంబాలకు చెందిన పలువురు యువ నాయకుడు వెంకటరెడ్డి దృష్టికి తీసుకురావడంతో బుధవారం ప్రొక్లెయినరుతో రహదారుల వెంబడి పిచ్చిచెట్లు, మురుగునీరు కుంటలు, చెత్తాచెదారం తొలగించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నాయకత్వంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం శుభ్రత పరిశుభ్రత పారిశుద్ధ్య నిర్వాహణపై గ్రామాల్లో స్వచ్ఛభారత్ స్వచ్ఛఆంధ్ర స్వర్ణఆంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కూటమి ప్రభుత్వం లక్ష్యానికి అనుగుణంగా ఉప్పలపాడు పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రజలు ప్రభుత్వలక్ష్యంలో భాగస్వాములై గ్రామాలను చెత్తరహిత స్వచ్ఛపారిశుద్ధ్య గ్రామాలుగా తీర్చిదిద్దాలని అంతేకాకుండా ఇంటి పరిసరాలలో బాధ్యతగా మొక్కలు పెంచి సంరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు ఉన్నారు.

# పెద్ద చెరువును సాగర్ జలాలతో నింపే పనులను తిరిగి ప్రారంభించాలి



పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ ప్రజల దాహార్తి తీర్చడానికి చేపట్టిన పెద్ద చెరువు పనులను తిరిగి వెంటనే ప్రారంభించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రోజురోజుకి జనాభా పెరిగిపోవడంతో 40 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన నీటి పథకాలు పెరుగుతున్న జనాభాకి సాగు వాడుక నీరు అందించేందుకు ఏమాత్రం సరిపోవటం లేదన్నారు. దీంతో పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలు నీటి కోసం కంటిమీద కునుకు లేకుండా ఎదురు చూడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత వైసిపి ప్రభుత్వం 54 కోట్ల రూపాయలతో కొత్త పథకం ఆమోదించి ఎన్నికల ముందు హడావుడిగా పనులు ప్రారంభించిందని చెప్పారు. పొదిలి ప్రాంత ప్రజల దాహార్తి తీర్చడమే తమ ప్రథమ కర్తవ్యమని ప్రకటించిన తెలుగుదేశం పార్టీ తక్షణం నిలిచిపోయిన పనులు తిరిగి ప్రారంభమయ్యేలా చూడాలని కోరారు. వచ్చే వేసవికాలం నాటికైనా పొదిలి పద్ధతిలో నుండి రాగులు నీవు అందేలా పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు నీటి సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి త్రాగు, వాడుక నీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పొదిలి ప్రాంతీయ కమిటీ కన్వీనర్ పి.బాలనర్సయ్యా నాయకులు ఏ.శ్రీనివాసరావు, ఆర్.శ్రీనివాసరావు, ఎస్.వెంకటేశ్వర్‌రెడ్డి, జి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు బాల్యంపై సమావేశం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: బాలల భవిష్యత్తుకు సంభందించి బంగారుబాల్యంపై మండలంలో గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టేందుకు అధికారులు సమిష్టిగా కృషి చేసి మండలాన్ని ఆదర్శంగా నిలపాలని పలువురు అధికారులు అన్నారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారీయా ఆదేశాల మేరకు బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బాలల బంగారు భవిష్య త్తుకు గ్రామాల్లో బాలకార్మికవ్యవస్థ, బాల్య వివాహాలు నివారణ, బాలల అక్రమరవాణా అరికట్టడం, బడిమానేసిన పిల్లలను గుర్తించి డ్రాపవుట్స్ లేకుండా చూడటం, వెట్టిచాకిరి నిర్మూలన, జీరో నుండి ఆరు సంవత్సరాల వయస్సులోపు పిల్లలకు ఆధార్ నమోదు చేయించడం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. అనంతరం అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామైఖ్య సంఘం ప్రతినిధులు, అంగ న్వాడీ సిబ్బంది, అన్ని శాఖల సిబ్బంది ప్రజలు సమిష్టిగా బంగారు బాల్యంపై ప్రజలకు అవగాహన కల్పించి విజయవంతం చేయాలని అన్నారు.

ఈసమావేశంలో ఎంపిడిఒ ఎల్.బ్రహ్మయ్య, ఎపియం యం.లక్ష్మి నారాయణ, స్వయంకృషి సేవాసంస్థ షేక్ నాయబ్ రసూల్, డాక్టర్ మురళి, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ పద్మనాభం, ఐసిడిఎస్ సూపరవైజర్ దేవకృపావరం, అంగన్వాడీ కార్యకర్త నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆలిండియా టెన్నిస్ సీనియర్ అసోసియేషన్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌లో కంచర్ల కోటయ్య



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఈ నెల 14 నుండి ఆలిండియా టెన్నిస్ సీనియర్ అసోసియేషన్ ర్యాంకింగ్ టోర్నమెంట్ భీమవరంలో జరుగుతున్న సందర్భంగా 65 ఏజ్ గ్రూపు నందు కంచర్ల కోటయ్య గౌడ్ హైదరాబాద్ పార్ట్నర్ చంద్రశేఖర్‌తో కలిసి అపోనెంట్స్ చెన్నైకి చెందిన బాలసుబ్రమణ్యం పార్ట్నర్ మచిలీపట్నం రమేష్ బాబుతో టై బ్రేక్‌లో 9 7 స్కోర్‌తో విజయం సాధించి సెమీ ఫైనల్‌కు చేరుకున్నారు. శ్రీనివాస్ రెడ్డి పాట్నర్ సలీం ఖాన్‌తో ఆడవలసి ఉన్నది.

## పొగాకు బ్యారన్ దగ్ధం

### – రూ.8 లక్షలు ఆస్తి నష్టం



తాళ్లూరు, మేజర్ న్యూస్: మండలంలోని తాళ్లూరు గ్రామంలో ఇడమ కంటి నాగిరెడ్డి చెందిన పొగాకు బ్యార్నీ దగ్ధమైన సంఘటన బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ప్రమాదవశాత్తు పొగొట్టంపై పొగాకు కర్ర పడిపోయి ఒక్కసారిగా మంటలు వ్యాప్తి చెందాయి. దాదాపు 8లక్షల మేర ఆస్తి నష్టం జరిగిందని రైతు ఇడమ కంటి నాగిరెడ్డి తెలిపారు. దాదాపు 1200 పొగాకు కర్రలు అగ్నికి కాలిపోయాయని 8 లక్షల మేర ఆస్తి నష్టం సంభవించింది అని వాపోయారు. రైతును ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## కొండాయపాలెం, మూగచింతల గ్రామాల్లో పిలుస్తోంది

### కందుల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### మండల వ్యవసాయ శాఖ అధికారి జైనులాబ్దిన్



పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని కొండాయపాలెం, మూగచింతల గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్ జైనులద్దీన్ మాట్లాడుతూ రైతులు వ్యక్తిగత వ్యవసాయ పనిముట్లు 50 శాతం రాయితీపై ఉన్నాయన్నారు. అవసరమైన రైతులు వ్యవసాయ పనిముట్లకు కావాల్సిన పత్రాలను గ్రామ వ్యవసాయ సహాయకుల దగ్గర దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే కంది కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కందికి మద్దతు ధర బయట రూ. 6500 ఉందని, కొనుగోలు కేంద్రాల్లో రూ. 7550ల ధర ఇవ్వడం జరుగుతుందన్నారు. మాదాల వారిపాలెం నందు కందుల కొనుగోలు కేంద్రమును ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రూ.7550ల మద్దతు ధరకు అమ్ముకోవాలని ఆయన కోరారు. గ్రామవ్యవసాయ సహాయకులు, గ్రామరైతులు పాల్గొన్నారు.

## 21న అభయాంజనేయస్వామి 15వ వార్షికోత్సవ తిరునాళ్ల

పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని ఏలూరు మూసి బ్రిడ్జి వద్ద కొలువైన శ్రీ అభయాంజనేయ స్వామి, వరసిద్ధి వినాయక స్వామి వారి 15వ వార్షికోత్సవ తిరునాళ్లు ఈనెల 21 తేదీ నిర్వహించడం జరుగుతుందని అభయాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ కార్యనిర్వాహకులు, కమిటీ సభ్యులు ధర్మవరపు ప్రసాద్ రెడ్డి తెలిపారు. 21వ తేదీ శుక్రవారం ఉదయం ఏడు గంటల నుండి 11 గంటల వరకు గోము ఆకు పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. 11 గంటలకు ఉలవ వెంకట గోపి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. రాత్రికి భక్తుల వినోదార్థం ఏలూరు గ్రామంలో విద్యుత్ ప్రభలు, కోలాటం, బ్రహ్మంగారి నాటకం వంటి సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అభయాంజనేయ స్వామి వరసిద్ధి వినాయక స్వామి వారి15 వ వార్షిక తిరుణాల కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.




# సిట్ దర్యాప్తు వేగవంతం చేయాలి

## జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సిట్ టీంకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సిట్ దర్యాప్తు వేగవంతం చేయాలి, నిందితులను అరెస్ట్ చేయాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశించారు. జిల్లాలో నమోదైన నకిలీ డాక్యుమెంట్స్, స్టాంపులు, భూ అక్రమ, ఫోర్జరీకి సంబంధించిన 109 కేసులపై ప్రత్యేక దర్యాప్తు టీం అధికారులతో బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా కేసుల దర్యాప్తు తీరుతెన్నులు, పురోగతి, నిందితుల అరెస్టు, చార్జి షీటు దాఖలు తదితర అంశాలపై పోలీస్ అధికారులను ఆరా తీసి, కేసుల సంబంధిత డాక్యుమెంట్స్, సీడీ ఫైల్స్ పలిశీలించి కేసుల సత్వర చేదింపుకు పరిష్కారానికి దోహదపడే పలు సూచనలు మెళుకువలను తెలియజేశారు. ఒకే ప్రాంతానికి చెందిన పలు కేసులను ఇతర పోలీస్ అధికారులకు కేటాయించారు. ఈ కేసుల్లో నకిలీ పత్రాలు, స్టాంపులు, ఫోర్జరీ సంతకా లతో జరిగిన భూ అక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించాలని సిట్ అధికారులకు సూచించారు. నకిలీ డాకుమెంట్స్ గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని, ప్రాథమిక ఆధారాలతో పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతి రాజ్ శాఖలు, రిజిస్ట్రార్ వారి సహకారం, సమన్వయంతో దర్యాప్తు చేయాలని, ఇళ్ల స్థలాలు, ప్లాట్లు, భూములపై రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇతర పత్రాలను సంబంధిత శాఖల ద్వారా వెరిఫై చేసి వాటికి సంబంధించిన వాస్తవ యజమానులను, డాక్యుమెంట్లను గుర్తించాలన్నారు. ఈ కేసుల్లో దర్యాప్తు మరింత వేగవంతం చేసి నిందితులను సాక్ష్యాధారాలతో అరెస్ట్ చేయాలని, పూర్తయిన కేసుల్లో చార్జిషీట్లు ఫైల్ చేసి కోర్టులో విచారణ ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, సిట్ టీం సీఐలు పాల్గొన్నారు.

# బానిస బతుకుల్లో వెలుగులు

## కలెక్టర్ చొరవతో వెట్టిచాకిరి నుంచి విముక్తి

## బాధిత కుటుంబానికి రిలీఫ్ సర్టిఫికెట్లు అందజేసిన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా




ఒంగోలు, మేజర్‌న్యూస్: వారంతా రోజువారీ కూలీలు. వారి పేదరికాన్ని ఆసరాగా చేసుకుని ఉపాధి కల్పిస్తామని ఆశ చూపారు కొందరు. వారి అమాయకత్వాన్ని అదునుగా చేసుకొని బానిసత్వంలో బంధించారు. అయినవారికి, ఉన్న ఊరికి దూరంగా దీనస్థితిలో కాలం వెళ్లదీస్తున్న వారికి విముక్తి కల్పించారు. జిల్లా అధికారులు, కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశాలతో తక్షణమే స్పందించి స్వేచ్ఛాయుత వాతావరణంలోనికి తీసుకువచ్చారు. అన్ని విధాలా అండగా ఉంటామని వారికి కలెక్టర్ భరోసా ఇచ్చారు. వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పిస్తూ బుధవారం కలెక్టరేట్లోని తన చాంబరులో రిలీఫ్ సర్టిఫికెట్లు అందించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపట్నం మండలంలోని ఆలూరు, ఈతముక్కల గ్రామాలకు చెందిన ఏడు కుటుంబాలు చిలకలూరిపేట సమీపంలో జామాయిల్ తోటల్లో పనికి వెళ్లారు. వారి అమాయకత్వాన్ని, అవసరాన్ని, పేదరికాన్ని అవకాశంగా చేసుకున్న యజమాని, వారితో వెట్టిచాకిరి చేయిస్తు న్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. గర్భిణి, బాలింతల తోనూ బలవంతంగా పని చేయిస్తున్నట్లు యానాది సంఘాల మహా కూటమి, ఇతర స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు జిల్లాకలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ, ఇతర సంబంధిత శాఖల అధికారులు రంగంలోకి దిగారు. ఈ ఏడు కుటుంబాల్లోని మొత్తం 33 మందికి విముక్తి కల్పించి ఒంగోలు తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రిలీఫ్ సర్టిఫికెట్లతో పాటు స్వీట్లు, దుస్తులు, ఇతర వంట సరుకులను అందించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్.డీ.వో లక్ష్మీ ప్రసన్న, డీ.ఎస్.వో పద్మశ్రీ, పౌరసరఫరాల సంస్థ డీ.ఎం. వరలక్ష్మి, తహసీల్దార్ మధు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆర్.సునీల్ కుమార్ (సార్డ్స్), శ్యామ్, పాషా, డేవిడ్ (ఐ.జె.ఎం.), ఇతర అధికారులు పాల్గొన్నారు



# ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు చేరువ చేయాలి

## చింతల ప్రభుత్వ ఆసుప్రతిని సందర్శించిన డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టీ.వెంకటేశ్వర్లు సందర్శించటం జరిగినది. ఆరోగ్య కేంద్రంలోని రికార్డులు ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి అడగటం జరిగినది. చింతల గూడెం ను సందర్శించి ప్రజల ఆరోగ్య స్థితి గతులను, ఆరోగ్య కేంద్రము నందు అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకోవటం జరిగినది. రక్త హీనతతో భాద పడుతున్న వారిని సందర్శించి వారికి వెంటనే తగిన చర్యలు మెరుగైన వైద్యం అందించవలసిందిగా వైద్యాధికారి డాక్టర్ యం.యాగ్నిక్‌కి సూచించటం జరిగినది. గర్భవతులకు అందుతున్న సేవలు గురించి స్వయంగా గర్భవతుల వద్దకు వెళ్లి విచారించటం జరిగినది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ యం.యాగ్నిక్ స్టాఫ్ నర్సులు వసుందర దేవి, మంగమ్మ బాయి, యల్.టి శ్రీనివాసులు, హెల్త్ అసిస్టెంట్ ఏ.భరత్ భూషణ్ ఫీడర్ అంబులెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధికి పెద్దపీట

## – రాష్ట్ర అధికార ప్రతినిధి గూడూరి ఎరిక్షన్‌బాబు –




యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: గిరిజనుల అభివృద్ధికి కృషి చేసింది స్వర్గీయ ఎన్టీఆర్ నేడు ఆయన బాటలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని టిడిపి నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. బుధవారం యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో గిరిజనులకు ఐటిడిఏ ఆధ్వర్యంలో పౌష్టికాహార కిట్లుతో పాటు ఎలక్ట్రికల్ టూల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎరిక్షన్ బాబు మాట్లాడుతు వైసీపీ గత ఐదేళ్ల పాలనలో ఐటిడిఏను గాలికి వదిలేశారని ఆరోపించారు. నేడు కూటమి ప్రభుత్వం గిరిజన గూడేలకు తార రోడ్లు, విద్యుత్, గృహ నిర్మాణాలు,గిరిజన విద్యార్థులకు వసతి గృహాల అభివృద్ధి, అవసరమైన అనేక కార్యక్రమాలు చేస్తుందన్నారు. ఐటిడిఏ పీవో వెంకట శివ ప్రసాద్ మాట్లాడుతూ చెంచు గిరిజనుల అభివృద్ధికి ఐటిడిఎ కృషి చేస్తుందని తెలిపారు. ఐటిడిఏ ఆధ్వర్యంలో చెంచు గిరిజనులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి చెంచు గిరిజనులకు పని అడిగి ప్రతి ఒక్కరికి ఉపాధి పని కల్పిస్తామన్నారు. వ్యక్తిగత రుణాలు.ట్రెకార్ రుణాలను అందజేస్తున్నట్లు తెలిపారు. గిరిజనులు పంటలు పండించుకునేందుకు అవసరమైన అన్ని రకాల సామాగ్రిని అందిస్తున్నట్లు చెప్పారు. అటవీ హక్కుల చట్టం ద్వారా భూములు మంజూరు చేసి వాటిని అభివృద్ధి పరుస్తున్నట్లు చెప్పారు. అలాగే పండ్ల తోటల పెంపకానికి సబ్సిడీలు అందిస్తున్నామని అన్నారు. గూడేళ్లలో సోలార్ సిస్టం ద్వారా మంచినీటి బోర్లను ఏర్పాటు చేసి తాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో నిర్మించిన పక్కా గృహాలు కూడా మరమ్మత్తులు చేసేందుకు నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. జిసిసి కార్పొరేషన్‌లో గిరిజనులు అమ్ముకునే ఉత్పత్తులకు నాణ్యమైన ధరలు కల్పిస్తున్నామని అన్నారు. అంతరించిపోతున్న చెంచు సంతతిని కాపాడుకునేందుకు ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని చెప్పారు. వారి ఆరోగ్య భద్రతకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగానే కల్పిస్తున్నట్లు చెప్పారు. చెంచు గిరిజనులకు ఏ చిన్న అసౌకర్యం కలగకుండా కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో సురేష్ కుమార్, ఎస్టీ కార్పొరేషన్ డైరెక్టర్లు చెవుల అంజయ్య, కాండ్లవత్ సేవ్యా నాయక్, సర్పంచులు మంత్రు నాయక్,బోడ శ్రీశైలపత్తి నాయుడు, టిడిపి నాయకులు చేకూరి సుబ్బారావు, కంచర్ల సత్యనారాయణ గౌడ్, మల్లికార్జున చారి, పయ్యావుల ప్రసాద్, చేదురి కిషోర్,వేగినాటి శ్రీనివాస్,కాకర్ల కోటయ్య, చిట్యాల వెంగల్ రెడ్డి,బివి సుబ్బారెడ్డి,మెడబలిమి అచ్యుతరావు, వెంకటేశ్వర్లు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ఉగ్ర నరసింహస్వామి 21వ వార్షిక బ్రహ్మోత్సవాలు




త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ఉగ్ర నరసింహస్వామి 21వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి అమ్మవార్లకు ఆలయ అర్చకులు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ఉగ్ర నరసింహస్వామి వారిని ప్రత్యేక అలంకరణ చేసి కల్యాణ పీఠలపై కొలువు తీర్చి వేద పండితుల మంత్రోచ్ఛరణలతో మంగళ వాయిద్యాల నడుమ విశేష పూజలు నిర్వహించారు. ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలంలోని గుట్ల ఉమ్మడివరం గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ఉగ్ర నరసింహ స్వామివారి తిరునాళ్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఆలయ అర్చకులు వడ్డమాని ఆత్మానంద కుమార శర్మ, వేద పండితులు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ఉగ్ర నరసింహ స్వామివార్లకు సామూహిక లక్ష కుంకుమ అర్చన 108మంది దంపతులకు భక్తులచే ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను కళ్యాణ మండపంపై కొలువు తీర్చి సుగంధ పరిమళ పుష్పాలతో పట్టు వస్త్రాలతో ప్రత్యేక అలంకరణ చేసి వేద పండిస్తున్న మంత్రం చరణల మధ్య మంగళ వాయిద్యాలతో విశేష పూజలను చేసి శ్రీదేవి భూదేవి శ్రీ ఉగ్ర నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా వైభవంగా జరిపించారు. ఈ మహోత్సవంలో భక్తజనులకు అన్న వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యనిర్వాహణ సేవా సమితి, ధర్మకర్త మండలి దంప తులు, భక్తజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యుత్ ప్రభలను సాంస్కృతిక కార్యక్రమా ఏర్పాటు చేశారు. దీంతో జిల్లా ఎస్పీ దామోదర్, డి.ఎస్.పి లక్ష్మీ నారాయణ ఆదేశాల మేరకు త్రిపురాంతకం సీఐ. అస్సాన్, ఎస్సై శివ బసవరాజు ఈ తిరునాళ్ల మహో త్సవంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నటువంటి ప్రదేశాలలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా స్థానిక పోలీసులు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.

## చింతల, మర్రిపాలెం గ్రామాలలో 'పొలం పిలుస్తుంది'




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చింతల, మర్రిపాలెం గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ గ్రామంలో సాగులో ఉన్న మామిడి పంటను సందర్శించి రైతులకు సస్య రక్షణ చర్యలు గురించి వివరించడం జరిగింది. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా ఉచితంగా వేసవిలో, పంట పొలాలు అయిపోయిన రైతుల పొలాల్లో మట్టి నమూనాలు సేకరణ చేసి మట్టి పరీక్ష లు ఉచితంగా చేపించి మట్టి పరీక్ష కార్డులను కూడా రైతులకు ఇవ్వడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది. కార్డుల ఆధారంగా ఎరువులు యాజమాన్యం చేపట్టి నాట్లయితే పెట్టు బడి తగ్గించు కోవచ్చు. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న వ్యవసాయ యంత్రికరణ, పిఎం కిసాన్, ఈ పంట నమోదు, ఏపీ ఎఫ్ఆర్‌సిఎస్‌ఎల్ ఏపిపి, ఏపీ ఎస్ఎస్ ఏపిపిల గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విఏఏలు, వీఆర్వో, పిఎస్ రైతులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ పాస్టర్ల సహవాస కూడిక



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: ఎర్రగొండపాలెం పట్టణంలో గల ఎన్‌జిఓ కాలనీలో గల క్రీస్తు సంఘం బిల్డింగ్ నందు నియోజకవర్గ సువార్తికులు, పాస్టర్ల ఎగ్జిక్యూటివ్ బాడీ నెలవారి సహవాస కూడిక నియోజకవర్గ క్రిస్టియన్ మైనా ర్టీ అధ్యక్షులు రెవ.సన్నెపోగు సుందర రాజు ఆధ్వర్యంలో జరిగినది. ఈ కూడికలో త్రిపురాంతకం మండల అధ్యక్షు లు రెవ.బిషప్, డా.డగ్లస్ వాక్య సందేశం అందించారు. అనంతరం యూనియన్‌కు సంబంధించిన సలహాలు, సూచనలు నియోజకవర్గ సెక్రెటరీ చాట్ల గంగయ్య, జాయింట్ సెక్రెటరీ పాస్టర్ కొండెపోగు సామేలు, పుల్లచెరువు మండల అధ్యక్షులు రెవ. రావూరి ఆనందరావు, పాస్టర్ వీరదాసు ఆశీర్వాదం, పాస్టర్ పరిమి కృపసత్యం, పాస్టర్ భవనాసి వెంకటయ్య, పాస్టర్ పెద్దారవీడు కనకయ్య తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల ప్రెసిడెంట్లు, సెక్రెటరీ, పాస్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్తు అధికలోడు క్రమబద్ధీకరణను సద్వినియోగం చేసుకోండి - విద్యుత్తు ఈఈ



అద్దంకి, మేజర్‌న్యూస్: విద్యుత్తు అదనపు లోడు క్రమబద్దీకరణకు సంబంధించి ఏపీఈఆర్సి కల్పించిన రాయితీని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్తు ఈఈ నల్లూరి మస్తాన్ రావు అన్నారు. స్థానిక విద్యుత్ కార్యాలయం వద్ద బుధవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఈఈ మాట్లాడుతూ అద్దంకి విద్యుత్తు డిడిజన్ పరిధిలో అధికలోడు వినియోగిస్తున్న వారు వెంటనే క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అద్దంకి డివిజన్ పరిధిలో మొత్తం 89,536 సర్వీసులు ఉన్నాయన్నారు. ఒక కిలోవాట్ అదనపు లోడుకు రూ.2,350లు చెల్లించాల్సి ఉండగా ఏపీఈఆర్సి 50 శాతం రాయితీ కల్పించడంతో రూ.1,250లు చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఐదు కిలోవాట్లకు లోబడి వాడుకునే వినియోగదారులు రెవిన్యూ కార్యాలయం వద్ద, ఐదు కిలోవాట్లకు పైబడి వాడుకునే వినియోగదారులు మీసేవ కార్యాలయాల వద్ద రుసుము చెల్లించి క్రమబద్ధీకరించుకోవాలన్నారు. ఈ కాశం జూన్ 31వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. సమావేశంలో రెవిన్యూ ఏఓ శ్రీనివాసరెడ్డి, అద్దంకి, మార్టూరు డీఈఈలు దామోదర, సురేంద్రబాబు, ఏఈలు ఉన్నారు.

# టిడ్కో సమస్యలపై 24న సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా



రేపల్లె మేజర్ న్యూస్: నిర్మాణదశలో ఆగిపోయిన టిడ్కో అపార్ట్మెంట్ లను త్వరగా పూర్తిచేసి లబ్ధిదారులకు అందించాలని ఈ నెల 24వ తేదీన మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఎం పట్టణ కార్యదర్శి చిక్కాల మణిలాల్ తెలిపారు. టిట్కో గృహాల సముదాయాన్ని ప్రజా చైతన్య యాత్రలో భాగంగా రేపల్లె మండలంలోని ఆరవపల్లి వద్ద నిర్మాణం పనులు ఆగిపోయన టిడ్కో అపార్ట్మెంట్స్ ను సిపిఎం బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కార్యదర్శి మణిలాల్ మాట్లాడుతూ 7 సంవత్సరాల క్రితం 12.78 సెంట్లు 1344 మందినీ లబ్ధిదారులుగా ఎంపిక చేసి పనులు ప్రారంభించారు ఇళ్లు పూర్తిచేసి ఏడాదిలో ఇస్తామని లబ్ధిదారుల దగ్గర 12,500 నుండి ఒక లక్ష రూపాయలు వరకు మున్సిపల్ కార్యాలయంకు డిపాజిట్ చేయించుకున్నారు కానీ ఏడాదిలో పూర్తి కాకపోవడం తిరిగి గత వైసీపీ ప్రభుత్వంలో కొంతమంది లబ్ధిదారుల పేరుతో బ్యాంకుల దగ్గర సుమారు ఒక్కొక్కరి పేరుతో 5లక్షలు వరకు లోన్లు ప్రభుత్వం తీసుకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ కనీసం ఐదేళ్లలో ఒక్క ఇటుక కూడా నిర్మాణం చేపట్ట కుండా మోసం చేశారు.బ్యాంకుల్లో గత ప్రభుత్వం చేసిన అప్పులు వల్ల ఎన్పిలా పేరుతో లబ్ధిదారులకు నోటీసులు పంపిస్తున్నారు,వివిధ సంక్షేమ పథకాలకు అకౌంటుల్లో పడే డబ్బులను కూడా వడ్డీలకు జమ చేసుకున్నారని ఆరోపించారు. ఏడు సంవత్సరాలు గడిచిపోయినవి ఈ ప్రభుత్వం రాగానే పని ప్రారంభిస్తుందని ఎదురు చూశారు 9 నెలలు గడిచినప్పటికీ పనులు ప్రారంభించలేదు విమర్శించారు. ఇక్కడ వాస్తవ పరిస్థితిని చూస్తే సుమారు 300 ఇళ్లవరకు 70 శాతం పనులు పూర్తయినవి,మిగిలిన 1100 ఇళ్లకు సంబంధించి కేవలం బేస్ మట్టం వేసినా ఇనుప సువ్వలు శిధిలావస్థకు చేరి పెద్ద పెద్ద చెట్లతో నిండిపోయి ఉన్నది.నిర్మాణం చేసిన అపార్ట్మెంట్ కూడా వాడుకలో లేకపోవడంతో పాడవుతుంది. ఇప్పుడు పని ప్రారంభించిన మొత్తం 1344 నిర్మాణం పూర్తిచేసి లబ్ధిదారులకు ఇవ్వాలంటే కనీసం 2 లేదా 3 సంవత్సరాలైనా పడుతుందని వారు ఆరోపించారు. ఇ ప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హులైన లబ్ధిదారులందరికీ గృహాలు అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు రేపల్లె పట్టణంలో మా లోని జగనన్న కాలనీలో కనీస సదుపాయాలు కల్పించాలనీ ఇతర సమస్యలపై ప్రజల భాగస్వామ్యంతో అధికారులపై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు,టిడ్కో లబ్ధిదారులు కెవి.లక్ష్మణరావు,కె.ఆస్వీరాథం, బి.ఆగస్టీన్,సే క.రమేష్,ఎల్.గోపి,కే.నాంచారమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కడప జిల్లాకు వైయస్ రాజశేఖర రెడ్డి పేరును తొలగించాలి: వేల్పూరి



భట్టిప్రోలు,మేజర్ న్యూస్ : తిరుమల శ్రీవారి తొలి గడపగా ప్రసిద్ధి చెందిన పవిత్రమైన కడప జిల్లాకు,దేశంలో అత్యంత అవినీతి రాజకీయ నేతగా పేరు పొందిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి పేరును పెట్టడం సిగ్గుచేటని సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు విమర్శించారు. బుధవారం భట్టిప్రోలు విలేకరులతో ఆయన మాట్లాడుతూ వైయస్ రాజశేఖర రెడ్డి జీవిత కాలం అసమ్మతి నేతగా,తన కుమారుడు జగన్ అవినీతి కోసం 10 మంది ఐఏఎస్ అధికారులను జైలుకు పంపడం,సిఎం పదవి కోసం అప్పటి సిఎం మర్రి చెన్నారెడ్డి ని పదవి నుంచి తొలగించ డానికి హిందూ,ముస్లింల మధ్య 400 మంది హత్యకు కారకుడైన వైయస్ రాజశేఖరరెడ్డి పేరును వెంటనే తొలగించాలని సిఎం చంద్ర బాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు రాసిన బహిరంగ లేఖలో కాపు ఉద్యమనేత వేల్పూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.ప్రపంచ ప్రఖ్యాత పొందిన తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు చైర్మన్ గా నాస్తికుణ్ణి నియమించి 150 కోట్ల హిందువుల ను అవమానానికి గురి చేశారని,10 లక్షల మంది హిందువుల ను,సిఎం స్థానంలో ఉండి అల్లుడు అనిల్ కోసం మత మార్పిడి చేసిన వ్యక్తి వైయస్ రాజశేఖరరెడ్డి అని శ్రీనివాసరావు పేర్కొన్నారు.ఇలాంటి వ్యక్తి పేరు జిల్లా కు పెట్టడం కారణంగా రాష్ట్రంలో ఉన్న యువత అవినీతి పరులుగా మారే ప్రమాదముందని శ్రీనివాసరావు ఆందోళన వ్యక్తం జే శారు.జిల్లా లకు,ప్రభుత్వ పథకాల కు స్వాతంత్ర్య సమర వీరులు,త్యాగ పురుషులు,వీర మహిళల పేర్లు మాత్రమే పెట్టాలని చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ లను డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ప్రభుత్వ స్థలంలో ఉన్న రౌడీ,గూండాలకు చెందిన వేల విగ్రహాలను తక్షణమే తొలగించాలని శ్రీనివాసరావు కోరారు.

# పతకాలు సాధించిన విద్యార్థుల అభినందన సభ



బాపట్ల, మేజర్‌న్యూస్: ఈనెల 16న మచిలీపట్నం లో నిర్వహించిన ఆలిండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ - 2025 టోర్నమెంట్లో ఆంధ్రప్రదేశ్ కు చెందిన 13 జిల్లాల నుండి, పలు రాష్ట్రా లకు చెందిన 500 కరాటే విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. టీమ్ కోచ్ యర్ర నాగేశ్వరరావు( వై.ఎన్. ఆర్. మారిటల్ ఆర్ట్స్ బాపట్ల) కి చెందిన విద్యార్థులు జూనియర్ కటా విభాగంలో, గోల్డ్ మెడల్స్: పి. యశాస్విన్, పి. రామ్ వరణ్య, సోనూ నాగ సాయి. సిల్వర్ మెడల్ : సిహెచ్ జయంతి బాబు,. బ్రాంజ్ మెడల్స్: ఏ. వైష్ణవ్, కె. పర్ణిక సాయి గెలుచుకున్నారు. అలాగే గూడవల్లికి చెందిన 16 మంది విద్యార్థులు, గోల్డ్ మెడల్స్- ఎం. కార్తీక్, పి. బాలాజీ, సిహెచ్ కీర్తన, ఎ. నిత్యా, హరి చరిత, గగన, ప్రశంస, అయిష, కిషోరి, సిల్వర్ మెడల్స్: పి. ఖుషి, సి హెచ్. ధన్య, ఎ. సోహిత, దీక్షిత, కీర్తన. బ్రాంజ్ మెడల్స్- కె.జయంతి, జె. సాన్విత గెలుచుకున్నారు. రోటరీ కళ్యాణమండపంలో బుధవారం జరిగిన అభినందన సభలో కోచ్ యర్ర నాగేశ్వరరావు, ఈ టోర్నమెంట్లో టీం మేనేజర్లగా వ్యవహరించిన అవినాష్, గోపి, కరాటేలో బహుమతులు సాధించిన విద్యార్థులను పలువురు అభినందించారు.

# శిక్షణ శిబిరంలో పలు డిమాండ్స్ తెలిపిన ఏపి పిటిడి



బాపట్ల, మేజర్‌న్యూస్: ఏపీ పి టీ డీ బాపట్ల జిల్లా ముఖ్య నాయకులకు శిక్షణ శిబిరం బుధవారం కోన భవన్ లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. శ్రీనివాస రావు శిక్షణ తరగతులలో పాల్గొని మాట్లాడుతూ ఏపీఎస్ఆర్టీసీ నుండి ఏపీపీటీడీ గా మారిన తర్వాత ఆర్టీసీ రూల్స్ కి పిటిడి రూల్స్ కి ఉన్న తేడాను వివరించారు. అలాగే ప్రభుత్వంలో చేరిన దగ్గర నుండి ఉద్యోగులకు కోల్పోతున్న అవకాశములు, వైద్య సౌకర్యము, బస్సుల కొరత వల్ల ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారాలు అర్థమయ్యేటట్టు వివరించారు. 01-01-2019 సర్క్యులర్ ను అమలు చేయాలి, ఆర్టీసీలో ఉన్నట్లు పరిమితి లేని వైద్య సౌకర్యం కల్పించాలి. కొత్త బస్సులు కొనుగోలు చేయాలి, పాత పెన్షన్ సౌకర్యం కల్పించాలి, ఖాళీలు ఏర్పడిన పోస్టులకు ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలి, ప్రభుత్వ సిక్లకు జీతాలు చెల్లించాలి, మహిళలకు చైల్డ్ కేర్ లీవులు ఇవ్వాలి అని వారి డిమాండ్స్ తెలిపారు. శిక్షణ తరగతులలో శ్రీనివాసరాజు రాష్ట్ర ఉపాధ్యక్షులు, వి పూర్ణచంద్రరావు రాష్ట్ర కార్యదర్శి, కె లుక్సన్ దళ్లారి జోనల్ కార్యదర్శి, ఎ. రామ్మోహన్ రావు బాపట్ల జిల్లా అధ్యక్షులు, టి. శ్రీనివాసరావు కార్యదర్శి, జిల్లాలోని అద్దంకి, చీరాల, రేపల్లె డిపో, అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## డ్రాయింగ్ మాస్టారు సేవలు చిరస్మరణీయం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పుర పాలక ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ టీచర్ గా, స్కౌట్ ఉపాధ్యాయుడిగా కె నరసింహారావు చేసిన సేవలు అజరామరమైనవి. ఆయన తన అద్భుతమైన ప్రతిభతో ఎందరో చిత్రకారులను తయారు చేశారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థకు స్వంత భవనాన్ని నిర్మింపజేసి, దాని అభివృద్ధికి విశేషంగా పాటుపడ్డారు. ఆయన మృతికి స్కౌట్స్ అండ్ గైడ్స్ తరపున దిగ్భ్రాంతిని వ్యక్తపరుస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు స్కౌట్స్ అండ్ గైడ్స్ బాపట్ల లోకల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ పిసి సాయిబాబు.

## త్రిపురాంతకం పోలీస్ సర్కిల్ పరిధిలో 144 సెక్షన్



త్రిపురాంతకం, మేజర్ న్యూస్: త్రిపురాం తకం పోలీస్ సర్కిల్ కార్యాలయ పరిధిలోని దొనకొండ, కురిచేడు, త్రిపురాంతకం మండలాల్లో తిరునాళ్ల సందర్భంగాఎలాంటి అవాంఛనీయ సంఘటనలు రాజకీయ గొడవలు జరగకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆయా మండలాల పరిధిలో 144 సెక్షన్ విధించడమైనదని త్రిపురాంతకం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అస్సాన్ తెలిపారు. ముఖ్యంగా త్రిపురాంతకం, కురిచేడు, దొనకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో పోలీస్ అనుమతి లేకుండా ప్రదర్శనలు సభలు సమావేశాలు నిర్వహించకూడదని జిల్లా అధికారులు, సబ్ డివిజనల్ అధికారుల ఆదేశాల మేరకు ముందస్తుగా మండలాల్లోని గ్రామాల ప్రజలకు విజ్ఞప్తి చేసినట్లు సిఐ తెలిపారు. ఈ తిరునాళ్ల సందర్భంగా ఏదైనా గొడవలు జరిగితే శాఖపరంగా కఠినంగా చర్యలు తీసుకోబడునన్నారు.

## ఖాతాదారుల సేవలో ఎస్‌బిఐ బ్యాంక్ ముందంజ



దొనకొండ, మేజర్‌న్యూస్: ఖాతాదారులకు అన్ని విధాల సేవలు అందించటంలో ఎస్‌బిఐ బ్యాంక్ ముందంజలో ఉంటుందని డిజియం కృష్ణ కుమార్ బి.ప్రభు అన్నారు. దొనకొండలో ఇండియన్ పెట్రోల్ బ్యాంకు ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్‌బిఐ బ్యాంక్‌ను బుదవారం డిజియం చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభిం చారు. ఖాతాదారులకు తక్కువ వడ్డీతో రుణాలు ఇస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇన్సూరెన్స్ పథకాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. బ్యాంక్ సేవలు అందించేందుకు సరిపడ సిబ్బందిని నియమించామని సేవలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎజియం కె.సూర్య ప్రకాష్, బ్రాంచ్ మేనేజర్ సాయిరామ్, క్యాష్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## జీవశాస్త్రీయ నిర్వాహణ శిక్షణలో తోడేటి గోపి




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గోవాలోని కేంద్రీయ వ్యవసాయ పరిశోధన సంస్థ అధ్వర్యంలో గొర్రెలు, జీవాలకు సంభందించి శాస్త్రీయ నిర్వాహణపై రాష్ట్రంలోని గొర్రెల పెంపకందారుల సహకార సంఘం సమాఖ్య, జిల్లా అధ్యక్షులకు ఈనెల 17వతేది సోమవారం నుండి బుధవారం వరకు జరిగిన శిక్షణా కార్యక్రమంలో జిల్లాషీప్ సొసైటీ చైర్మన్ తోడేటిగోపి పాల్గొని నిర్వాహకుల నుండి శిక్షణ సర్టిఫికేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం జరిగిన శిక్షణ ముగింపు సందర్భంగా కేంద్రీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ నిర్వాహకులు డాక్టర్ సంజయ్ కుమార్ ఉదాహర్, డాక్టర్ ప్రవీణ్ కుమార్,డాక్టర్ బొమ్మాయి సమిల నుండి శిక్షణ ధ్రువీకరణ పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా షీప్ సొసైటీ చైర్మన్ గోపి మాట్లాడుతూ గత మూడురోజులుగా జరిగిన శిక్షణా కార్యక్రమంలో జీవాలలో శాస్త్రీయ నిర్వాహణ మెళకువలు గురించి పరిశోధకులు వివరించినట్లు తెలిపారు.

## పేస్‌లో ఎం.బి.ఎ, ఇంజనీరింగ్ విద్యార్థులకు వర్క్‌షాప్



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఎం.బి.ఎ, ఇంజనీరింగ్ విద్యార్థులకు రెండు రోజుల డిజైన్ థింకింగ్ వర్క్‌షాప్ ఈ నెల 18, 19న నిర్వహించటం జరిగింది. ఎం.బి.ఎ విభాగానికి చెందిన గంటా స్మితా విద్యార్థులకు సమాజమునకు అవసరమైన నూతన వస్తువుల రూపకల్పన, వాటి ఉత్పత్తి క్రమం, వాటి ఉపయోగాలు, మార్కెట్ నందు తీసుకోవలసిన జాగ్రతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ఇలాంటి అవగాహన సదస్సు ద్వారా విద్యార్థుల నైపుణ్యత పెరుగుతుంది అని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జివికే మూర్తి, కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్.వీరాంజనేయులు, డీన్ అకాడమిక్స్ డాక్టర్ సి.వి.సుబ్బారావు, ఎంబిఏ విభాగధిపతి డాక్టర్ టి.మేరీ జోన్స్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది గంటా స్మితాకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాబు ఆచూకీ తెలిసినవారు సమాచారం ఇవ్వండి


షేక్ సమీర్ బాబు
(తండ్రి షేక్ శీనుబాషు)

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజినీరింగ్ కాలేజి నందు డిప్లమా ఇన్ ఎలక్ట్రికల్ - ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ 2 వ సం// చదువుతున్న షేక్ సమీర్ వయస్సు 18 సం, కులం దూదేకుల, కరవాద గ్రామం, ఒంగోలు మండలం అను అతను కాలేజి ఎదురుగా ఉన్న అఖిల బాయ్స్ హాస్టల్ నందు ఉంటూ చదువుకుంటున్నట్లు, ది. 11.03.2025 వ తేదిన రాత్రి సుమారు 10.30 గంటలకు ఎవ్వరికి చెప్పకుండా హాస్టల్ నుండి వెళ్లిపోయినట్లు, అతని తల్లిదండ్రులు వారి బంధువులు ఇల్లలో, తన ఫ్రెండ్స్ వద్ద కనుక్కోనగా ఎక్కడా కనిపించక పోవడం తో బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు తండ్రి శీను భాష.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

### డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 12 మందికి జరిమానా, వారిలో ఒకరికి జైలు శిక్ష
### ఒంగోలు ట్రాఫిక్ సిఐ పాండు రంగారావు



ఒంగోలు, మేజర్‌న్యూస్: మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపర మైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఒంగోలు ట్రాఫిక్ సిఐ పాండు రంగారావు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాలతో ఒంగోలులో నిర్వహించిన డ్రంగ్ అండ్ డ్రైవ్ తనిఖీలో భాగంగా పట్టుబడిన 12 మందికి స్పెషల్ జేఎస్‌సిఎం మేజిస్ట్రేట్ వి.ఎస్ రామారావు జరిమానాతో పాటు వారిలో ఒకరికి 2 రోజులు పాటు బెయిలు లేని జైలు శిక్షను విధించారు. 11 మందికి రూ 31 వేలు జరిమానా, శిక్ష పడిన వాహనదారునికి రూ 5 వేలు జరిమానాను వేశారు. వాహనదారులు ఎవ్వరూ మద్యం సేవించి వాహనాలు నడపరాదు, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ ధరించకుండా వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ చేయరాదు, వాహనాలను అతి వేగంగా నడపరాదని, మైనర్ డ్రైవింగ్ చేయరాదని, వాహనదారులందరూ మోటర్ వెహికల్స్ చట్టం రూల్స్ పాటించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు సూచించారు.

# 27న ప్రపంచ రంగస్థల దినోత్సవ వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 27 న గురువారం సాయంత్రం స్థానిక ఒంగోలులోని సి.వి.యన్.రీడింగ్ రూం ఆవరణలో శ్రీ నాగినేని నరసింహారావు మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ రంగస్థల దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు మిడసల మల్లికార్జునరావు,కనమాల రాఘవు లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గౌరవాధ్యక్షులు అన్న నల్లూరి వెంకటేశ్వర్లులు పాల్గొంటారని, డా. సంతవేలూరి కోటేశ్వరరావు అధ్యక్షత వహించే సభకు ఆత్మీయ అతిథు లుగా ఆగమ పండితులు పరాంకుశం కేశవాచార్య లు ,నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షు రాలు శ్రీమతి తేళ్ళ అరుణ, కళామిత్ర మండలి జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, ప్రముఖ వైద్యులు డా.కె.సీతా రామయ్య, ఆర్ సదానందరావు, సి.వి.యన్ వైస్ ప్రెసిడెంట్ రామిరెడ్డి నితిన్ రెడ్డి,కుర్రా ప్రసాద్ బాబు, గుంటూరు సత్యనారాయణ, వెంకట్రావు, శరత్ బాబు, భాను, రాయ పాటి ఆశీర్వాదం తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని నిర్వాహ కులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందుగా చందూ డ్యాన్స్ అకాడమీ చిన్నారులచే నృత్యాలు ఉంటాయని, సభానంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా' భక్త చింతామణి లవ్ సీన్' 'శ్రీ రామాంజనేయ యుద్ధం' పౌరాణిక నాటకాల్లో కొన్ని ఘట్టాలను ప్రదర్శించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# రెవెన్యూ సదస్సులో ఇచ్చిన అర్జీలకు పరిష్కారం చూపించండి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: రెవెన్యూ సదస్సులో పేదలు ఇచ్చినటువంటి అర్జీలకు సంపూర్ణ పరిష్కార మార్గం చూయించి సమస్యలు పరిష్కరించాలని సిపిఎం మండల నాయకులు బడుగు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 40 రోజుల్లో రెవెన్యూ సంస్థల్లో వచ్చినటువంటి అధ్యయనం పరిష్కారం చేస్తామని ప్రభుత్వం ప్రకటన చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భూ సంబంధిత సమస్యలు ఇళ్ల స్థలాలు సాగుభూములు భూమి హద్దులు కొలతలు ఆక్రమణలు బినామీ పట్టాలు ప్రభుత్వ భూములు ఆక్రమణ పట్టాలు పేదల చేతులు భూమిలో మరొకరు ఇతరులు ఇలా అనేక రకాలైనటువంటి సమస్యలపై వందలాది అర్జీలు పేదలు ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పేదలకు ఇచ్చినటువంటి రిసిప్టులు పరిష్కార కాలమానాన్ని పొందపరచకుండా రసీదులు ఇచ్చారని ఇలా ఇవ్వటం వల్ల ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు నిర్ణిత కాలంలో సమస్యలు పరిష్కరించాల్సి ఉండగా పరిష్కరించకుండానే ఆన్లైన్లో పరిష్కరించినట్టు మెసేజ్లు పంపిస్తున్నారని ఆరోపించారు. భూ సమస్యలకు ప్రభుత్వం చొరవ చూపి పరిష్కరించకుంటే ప్రజా పోరాటాలకు శ్రీకారం చుడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దంతల జాన్ ప్రేమ్ కుమార్ సామ్యూల్, సైమన్, మల్లెల మేరీ, గోన ఎలిసమ్మ, కత్తి సునీత, దంతెల సంధ్య, మల్లెల సంతమ్మ, మల్లెల నవజీవన్, ఎలీషా, యోహాను, ఏసేపుతోపాటు గ్రామంలో మహిళలు, దళితులు హాజరైనారు.

# మహిళపై అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తికి యావజ్జీవం



బాపట్ల మేజర్ న్యూస్: కృష్ణాజిల్లా మైలవరం మండలం చంద్ర గూడెం గ్రామానికి చెందిన బొల్లిపోగు రాణి ని పొన్నూరు మండలం మునిపల్లె గ్రామానికి చెందిన గారపాటి రాజశేఖర్ హతమార్చిన కేసులో నిందితుడికి పదివేల రూపాయలు జరిమానాతో యావజ్జీవ కారాగార శిక్ష వెలువరించిన బాపట్ల 6వ అడిషనల్ డిస్ట్రిక్ట్ %డ% సెషన్స్ కోర్టు న్యాయమూర్తి కే శ్యాంబాబు. కేసు పురోగతి సాధించి శిక్ష పడే విధంగా కృషిచేసిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు. బాపట్ల మండలం అడవి పంచాయతీ విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ రామదాసు 2023 మార్చి 23 న అడవి పంచాయతీలో మత్స్యశాఖ వారి శిథిలావస్థలో ఉన్న భవనం ముందర ముళ్ళ పొదల్లో 20 సంవత్సరాలు కలిగిన మహిళ గొంతు పైన గాయాలతో పడి ఉన్న మృతదేహాన్ని చూసి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు బాపట్ల రూరల్ ఎస్సై వై కోటేశ్వరరావు. రూరల్ సీఐ వై రామారావు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి ప్రత్యక్ష సాక్షులు చెప్పిన వాంగ్మూలం ఆధారంగా నేర స్థలం నుండి సేకరించిన భౌతిక సాక్షాదారాలను విశ్లేషించి హత్యకు కారకుడైన పొన్నూరు మండలం మునిపల్లె గ్రామానికి చెందిన గారపాటి రాజశేఖర్ ను అదుపులోకి తీసుకొని సంబంధిత అభియోగ పత్రాలు జతపరిచి కోర్టులో హాజరు పరిచారు. కేసు విచారణకు రాగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పి రామాంజనేయులు, పర్యవేక్షణలో ఈ కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా దర్యాప్తు నిర్వహించిన అప్పటి పోలీస్ అధికారులను, సాక్షులు నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇచ్చిన బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ కె.శ్రీనివాస రావు, బాపట్ల జిల్లా కోర్ట్ లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ ఈశ్వర్, సెషన్స్ కోర్టు హెడ్ కానిస్టేబుల్ జి. శివయ్య లు, ప్రాసిక్యూషన్ తరపున వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. శ్రీకాంత్ లను జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రత్యేకంగా అభినందించారు. నేరం చేసిన వారికి న్యాయ స్థానంలో శిక్ష పడినప్పుడే బాధితులకు న్యాయం జరిగినట్లు అవుతుందని, ఇటువంటి తీర్పులు వెలువడినప్పుడు నేరస్తులలో భయం అనేది ఏర్పడుతుందన్నారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షిస్తామని ఈ తీర్పుతో రుజువైందన్నారు.

## జాతీయ గాలి కుంటు టీకాల ప్రక్రియ పరిశీలన



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేర్నమిట్ట పశువుల హాస్పిటల్‌లో బుధవారం జరుగుచున్న జాతీయ గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిని డాక్టర్ కే. బేబీ రాణి పరిశీలించారు. ఈ టీకాలు వల్ల కలిగే ఉపయోగాలపై పసుపోషకులకు జి.బేబీరాణి తెలియజేశారు. వేసవిలో పశువులకు సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలపై వారికి వివరించారు. 54 పశువులకు ఈ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ పి.చిరంజీవి, పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రైల్వే గేటు మూసివేత




బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని జగ్గంబోట్ల కృష్ణాపురం స్టేషన్ వద్ద ఉన్న రైల్వే గేటు ఈనెల 19వ తేదీ నుంచి 21వ మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. రైల్వే ట్రాక్ మరమ్మత్తులు నిర్వహిస్తున్న నేపథ్యంలో గేటు మూసివేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. వాహనదారులు ఈ విషయాన్ని గుర్తించి గిద్దలూరు, కంభం, తురిమెళ్ళ, రాచర్ల వైపు వెళ్లే వాహనదారులు రైల్వే గేటు ప్రక్క నుంచి కృష్ణాపురం గ్రామం గుండా వెళ్లాలన్నారు.

## పంచాయితీ కార్యదర్శులపై పని ఒత్తిడి తగ్గించాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: పంచాయితీ కార్యదర్శుల మీద పని ఒత్తిడి తగ్గించాలని పంచాయితీ కార్యదర్శులు డివిజనల్ పంచాయితీ అధికారికి బుధవారం వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం వివిధ రకాల సర్వేలు, ప్రభుత్వ నిర్దేశిత కార్యక్రమాలు అమలు పరుచుచూ సెలువు దినాలు ,పండుగ దినాలు కానీ వినియోగించుకోవడానికి ఏమాత్రం అవకాశం లేక కుటుంబ సభ్యులతో సమయం గడపలేక పని ఒత్తిడి కారణంగా అనారోగ్యాలకు గురవుతున్నామని తెలిపారు. ఈ విషయాన్నీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పని ఒత్తిడి నుండి ఉపశమనం కలిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## పునరావాస కాలనీలో పర్యటించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్



అద్దంకి, మేజర్‌న్యూస్: మండలంలిని మణికేశ్వరం గ్రామంలో బుధవారం గుండ్లకమ్మ ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సిహెచ్. విజయ జ్యోతి కుమారి పర్యటించారు. ఈ సందర్భంగా పునరావాస కాలనీలోని రోడ్లు, విద్యుత్, గృహ మరియు నీటి వసతి మొదలగు మౌళిక సదుపాయాలు గురించి గ్రామస్తులను ఆమె అడిగి తెలుసుకున్నారు. గ్రామం లో పెండింగ్ ఉన్న ఎస్సీ సామాజిక వర్గానికి, ము స్లిం లకు ఇళ్ల స్థలాలు, ఆర్-ఆర్ ప్యాకేజీల గురించి గ్రామస్తులు ఆమెకు వినతి పత్రం అందజేశారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె.నాగేశ్వరి, గ్రామ తెదేపా నేత కరిముల్లా, సర్పంచ్ నాగయ్య, మీరావలి, బడావలి, మేకల ఆదినారాయణ, బలరా మిరెడ్డి, రామయ్య , మాధ్యూస్, ప్రసాద్, రఫీ,తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం స్వాధీనం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముండ్లమూరులో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యంను విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు సీజ్ చేశారు. ముండ్లమూరు పసుపుగల్లు మధ్యలో గల కోళ్ల ఫారంలో అక్రమంగా ఉంచిన 13 క్వింటల్ రేషన్ బియ్యంను డిటి రాధాకృష్ణ సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మూర్తి, వి.ఆర్.ఓ దయానందం పాల్గొన్నారు. 6ఎ కేసు నమోదు చేసి పట్టుబడిన బియ్యాని వి.ఆర్.ఓకు అప్పగించినట్లు డిటి తెలిపారు.